



మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ శ్రీచక్ర న్యూస్ టీవీని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్, షేర్ చేయండి.


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY


సంపుటి 7 | సంచిక 337 | కర్నూలు | ఆదివారం, 21 ఏప్రిల్ 2024

పేజీలు 10 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad




# కాకాణి లాంటి వారితో పరువు పోయింది



- నియోజకవర్గానికి కూడా మేలు చేయని మంత్రి
- జగన్‌ను తరిమి కొట్టడం ఖాయం
- సర్వేపల్లి ప్రచారంలో చంద్రబాబు విమర్శలు

నెల్లూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వారివల్ల నియోజకవర్గం దుస్తితిలో ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంత్రి కనీసం తన నియోజకవర్గానికైనా న్యాయం చేశారా? అని చంద్రబాబునాయుడు అన్నారు. ఇలాంటి వారు మంత్రులు కాబట్టే ప్రజాస్వామ్యం విలవిలలాడుతోందని అన్నారు. శనివారం నాడు సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజాగళం భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ని కాకాణి గోవర్ధన్‌రెడ్డి తరిమేశారని చంద్రబాబు విరుచుకుపడ్డారు. పదివేల మందికి ఉపాధి పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ వాళ్లు చెరువులు, గుట్టలు, కొండలు ఏదీ వదల్లేదని మండిపడ్డారు. సిలికాలో రూ.4500కోట్లు, క్వార్ట్జ్‌లో రూ.4000 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోరాడి బక్కచిక్కిపోయారని.. అక్రమ సొమ్ముతో కాకాణి బలిసి పోయారని విమర్శించారు. ఎన్నికల్లో వైసీపీ నేతలు ఓటుకి రూ.10వేలు ఇవ్వడానికి వస్తున్నారని ఆరోపించారు. సోమిరెడ్డి పట్టువదలని విక్రమార్కుడిలా మళ్లీ మీ ముందుకు వచ్చారని చెప్పారు. సోమిరెడ్డిని గెలిపించి వైసీపీ దుర్మార్గపు పాలనను పాతిపెడతారా? లేదా? అని ప్రశ్నించారు. పలు సర్వేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని చెప్పాయన్నారు. కాకాణికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సోమిరెడ్డి ఈ ఎన్నికల్లో గెలవడం ఖాయమని చంద్రబాబు జోస్యం చెప్పారు. జగన్ పాలనలో కుంభకోణాలు తప్ప ఏమీ లేదని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. ఐదుగురు అవినీతి పరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి, సజ్జల, సుబ్బారెడ్డి దోచుకుంటుంటే ఆరో వ్యక్తి కాకాణి దోపిడీ యథేచ్ఛగా జరుగుతోందన్నారు. ఎండల బాదుడు కంటే వైకాపా బాదుడే ఎక్కువ. రాజకీయ వేడి ముందు వేసవి వేడి కొట్టుకుపోతోంది. మే 13న వైకాపా మాడి మసై పోతుంది. రాష్ట్రంలో ఆ పార్టీ గెలిచే పరిస్థితి లేదు. అహంకార ప్రభుత్వం కూలిపోవాలి. కేజీఎఫ్ -1, కేజీఎఫ్-2



చూడాలంటే కోలార్ పోవాలి. కేజీఎఫ్-3 చూడాలంటే సర్వేపల్లికి రావాలి. కాకాణి దోచిన వనరులే ఆయన్ను రాజకీయ సమాధి చేస్తాయి. మైనింగ్ మాఫియాతో కొండలు, గుట్టలు ఏమీ మిగల్లేదు. క్వార్ట్జ్‌లో రూ.4,500 కోట్ల కుంభకోణం జరిగింది. విద్యాశాఖకు జగన్ తెగులు పట్టించారు. విద్యావ్యవస్థ భ్రష్టుపట్టే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో క్లాస్ వార్ కాదు.. క్యాష్ వార్ నడుస్తోంది. రాష్ట్రంలో డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్తోంది. రూ.కోట్లు ఖర్చు పెట్టి జగన్ ఊరికో ప్యాలెస్ నిర్మించుకున్నారు. తెదేపా వచ్చాక పేదలకు ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తాం. వాలంటీర్లు ఎన్నికల్లో భాగస్వామ్యం కావొద్దని ఈసీ చెప్పింది. సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేయవచ్చు.. అలా చేయకుండా వృద్ధులను ఎండలో తిప్పి ఇబ్బంది పెట్టారు. పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇంటి వద్దే ఇస్తాం. దివ్యాంగులకు నెలకు రూ.6వేలు పింఛను ఇస్తాం. గొడ్డలి వేటు, కోడికత్తి, గులకరాయి డ్రామాలు ఆడుతున్నారు. గులకరాయి వేయించి హత్యాయత్నం చేశానని చెబుతున్నారు. చెప్పిన అబద్ధం చెప్పకుండా మళ్లీ మళ్లీ చెబుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

# నేను కరెంట్ తీగ లాగే సన్నగా ఉంటా..

- టచ్ చేస్తే షాక్ సాలిడ్‌గా ఉంటుంది
- కెసిఆర్‌కు మరోమారు రేవంత్ హెచ్చరిక
- మెదక్ అభ్యర్థి నీలం నామినేషన్‌లో పాల్గొన్న సిఎం

మెదక్, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :



' కరెంట్ వైర్ కూడా నా లాగా సన్నగా ఉంటది , దాన్నిటచ్ చేస్తే షాకే సాలిడ్ గా ఉంటుంది ' అంటూ ఊసరవెల్లి సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగుల్ని రేవంత్ రెడ్డి.. రాజకీయ ప్రసంగాల్లో తనకు అన్వయించుకుని ..కేసీఆర్ హెచ్చరిస్తున్నారు. మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామనేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొని తర్వాత జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. కాంకాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని పిట్టలదొర కేసీఆర్ అంటుండు.. అదేమైనా నువ తాగే ఫుల్ బాటిలా అయిపోవడానికి. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ కరెంట్ వైర్.. బిడ్డా టచ్ చేసి చూడు.. చూస్తూ ఊరుకోవడానికి నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఉరికించి కొడతా జాగ్రత్త' అంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. కారు పని అయిపోయిందని కార్ఖానాకు పోయిందని.. ఇక బయటకు రాదన్నారు. వచ్చే పదేళు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పని అయిపోయిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఆనాడు ఇక్కడి ప్రజలు మెదక్ గడ్డపై ఇందిరమ్మను గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు గుర్తుచేశారు. 1999 నుంచి 2024 వరకు 25 సంవత్సరాలు మెదక్ పార్లమెంట్ బీజేపీ, బీఆరెఎస్ చేతిలోనే ఉందన్నారు. ఆనాడు ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప.. బీజేపీ, బీఆరెఎస్ ఈ ప్రాంతానికి చేసిందేం లేదని విమర్శించారు. పదేళ్ల బీఆరెఎస్ పాలనలో మెదక్ ప్రజలకు ఒరిగిందేం లేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 'దుబ్బాకలో గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెస్తానన్న రఘునందన్ రావును అడుగుతున్నా.. మేమంతా బస్సులేసుకుని దుబ్బాక వస్తాం. నువ్వు తెచ్చిన నిధులేంటో.. చేసిన అభివృద్ధి ఏంటో చూపించు. పదేళ్లు మోదీ ప్రధానిగా ఉన్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నారు. ఈ పదేళ్లలో వీళ్లు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని? చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లిడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించే ప్రజా పాలన కాంగ్రెస్ సొంతం అని తెలిపారు. రూ.22,500 కోట్లతో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం అని అన్నారు. తాము ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూస్తుంటే.. కడుపు మండిన మోదీ, కేసీఆర్ కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ రైతుల భూములు గుంజుకున్న దుర్మార్గుడు బీఆరెస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అని ఫైర్ అయ్యారు.

# నన్ను ఎదుర్కోలేక.. బాబు భయపడుతున్నాడు

- పదిమందిని పోగేసుకుని వస్తున్న బాబును నమ్మొద్దు
- నేను ఒక్కడినే వస్తున్నా..వారంతా పదిమంది
- పత్ర్యర్థులను దెబ్బకొట్టే ప్రజాసైన్యం మీరే
- అనకాపల్లి సభలో సిఎం జగన్

అనకాపల్లి, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :

ప్రజలకు మంచి చేసి తాను ఒక్కడినే ఎన్నికలకు వస్తుంటే 75 ఏళ్ల వయసులో పది మందిని పోగేసుకుని ఎందుకు వస్తున్నావని చంద్రబాబును సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సింగిల్‌గా వస్తున్న తనను ఎదుర్కొనేందుకు బాబుకు ఎందుకు భయమో చెప్పాలన్నారు. ఒక్కే ఒక్కడిని ఎదుర్కొనేందుకు నక్కలన్నీ కలిసి వస్తున్నాయన్నారు. తాను బచ్చా అయితే తన చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నిన్ను ఏమనాలని చంద్రబాబును ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 19వ రోజు అనకాపల్లి జిల్లాలో కొనసాగింది. యాత్రలో భాగంగా శనివారం చింతపాలెం వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. అందరూ తన చుట్టూ బాణాలు పట్టుకుని నిలుచున్నారన్నారు. ఇంటింటికి జరిగిన మంచిని కొనసాగించాలని పెత్తందార్ల మీద యుద్ధం కొనసాగిం చడానికి వచ్చిన ప్రజా సైన్యమిది. మూడు వారాల్లో జరగబోతున్న ఈ ఎన్నికలు ఇంటింటి చరిత్రను నిర్ణయించే ఎన్నికలుగా గుర్తుండిపోతాయి. ఈ ఎన్నికలు పేదలు, రైతులు, పిల్లలు, అక్కచె÷-లలెమ్మలు, అవ్వాతాతలు, పేద సామాజికవర్గాల వారి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. మంచి చేసి మనకు, మోసాలు, కుట్రలతో వచ్చే వారికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రతి ఇంటికి మంచి చేసి మనం, ప్రతి వర్గానికి మోసం చేసి వారు ఎన్నికల కోసం మళ్లీ భ్రమలు కల్పిస్తున్నారు. మళ్లీ మోసానికి దిగుతున్న ఈ అన్యాయస్తులను ఓడించేందుకు సిద్ధం కావాలి. జగన్‌ను ఓడించాలని వారు, పేదలను గెలిపించాలనే మా మధ్య జరిగే 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి మన ఈ సిద్ధం సభలు చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయి. ఉక్రోశం, కడుపు మంటతో చంద్రబాబు తన మీద రాళ్లు వేయమంటున్నాడు. నా మీద యుద్ధం చేయమంటున్నాడు. ఇది చంద్రబాబు, దత్తపుత్రుడు వాళ్ల వదినమ్మల ఎజెండా. రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది దాచుకోవడానికి వాళ్లకు అధికారం కావాలట. ఈ మధ్య బాబు జగన్ ఒక బచ్చా అంటున్నాడు. కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, పూతన రాముడిని బచ్చా అనుకున్న మారీచుడు లాంటి వాళ్లకు బచ్చాల్లాగే కనిపిస్తారు' అని సీఎం జగన్ అన్నారు. ఈ ఎన్నికలు పేదలు, రైతులు, పిల్లలు, అక్కచెల్లెమ్మలు, అవ్వా తాతల, పేద సామాజికవర్గాల వారి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. మంచి చేసే మనకు.. మోసాలు, కుట్రలతో వచ్చే వారికి ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇంటింటికీ చేసిన అభివృద్ధిని, మంచిని చెప్పి మీ బిడ్డ ఓట్లు అడుగుతున్నాడు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా ఐదేళ్ల కాలంలో రూ.2.70 లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందించాం. నాడు నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చాం. వసతి దీవెన, విద్యా దీవెన, రీయింబర్స్ మెంట్ ద్వారా పేద విద్యార్థులకు చేయూత అందించాం. స్వయం ఉపాధి ప్రోత్సహిస్తూ రైతన్నలకు రైతు భరోసా, నేతన్నలకు నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా వంటి పథకాలు అమలు చేశాం. గత ప్రభుత్వంలో ఎన్నడూ ఇలాంటి పథకాలు లేవు. మంచి చేసే ప్రభుత్వాన్ని అంతా ఆశీర్వదించాలి.' అని జగన్ పిలుపునిచ్చారు. తనను బచ్చా అన్న చంద్రబాబు కామెంట్స్ పై సీఎం జగన్ కౌంటర్ ఇచ్చారు. తాను బచ్చా అయితే తన చేతిలో చిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నిన్ను ఏమనాలి.? అంటూ నిలదీశారు. 'ఉక్రోశం, కడుపు మంటతో చంద్రబాబు నా మీద రాళ్లు వేయమంటున్నాడు. రాష్టాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది దాచుకోవడానికి వారికి అధికారం కావాలట. ఈ మధ్య నన్ను చంద్రబాబు బచ్చా అంటున్నారు. కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, రాముడిని బచ్చా అనుకున్న మారీచుడు, సుబాహుడు, హనుమంతున్ని బచ్చా అనుకున్న రావణుడిలా నాకు కూటమి నేతలు కనిపిస్తున్నారు. విలన్లకు హీరోలు బచ్చాల్లానే కనిపిస్తారు. నువ్వు బచ్చా అంటున్న నేను ఒంటరిగానే ఎన్నికలకు వస్తున్నా. మరి నువ్వెందుకు పది మందితో వస్తున్నావు.?' అంటూ జగన్ నిలదీశారు.



## నెల్లటూరు సచివాలయ వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

- నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మురళి అన్న గెలుపుకు కృషి చేస్తాం
- సచివాలయ వాలంటీర్లు



**గూడూరు రూరల్, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవారికి చేరేందుకు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వచ్చే ఆదరణ చూసి అక్కసుతో వాలంటీర్లను తొలగించమని వారికి సంబంధించిన వారితో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఆ పిర్యాదుకు స్పందించిన ఎన్నికల కమిషన్ సంక్షేమ పథకాలు వాలంటీర్లు అందజేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. మాకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా గూడూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నెల్లటూరు సచివాలయ పరిధిలో వైసిపి నాయకుడు దయాకర్ యాదవ్,సాయి యాదవ్ సహకారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎన్నికల ముందు నిరుద్యోగలుకు టోపీ

- డిఎస్సీ పేరుతో వంచన చేసిన వైసిపి

**అమరావతి, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

ఎన్నికల ముందు డిస్సీ వంటి ఉద్యోగాల కప్రకటన చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఐదేళ్లుగా కాలయాపన చేసి ఇప్పుడు ప్రకటించడం, అది కోర్టుల్లో నలిగి వాయిదా పడడం వంటివి జగన్ అసమర్థతకు నిర్శనంగా చూడాలి. జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు- ఉద్యోగ, నిరుద్యోగ బృందాల ఆకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ఢంకా మోగడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక పక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, నోటిఫికేషన్ వెలువరించింది. భారీగా ఆశల కల్పించి వారిమీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం. ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టటమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు ప్రచారం వేసుకోవడం అర్థరహితం. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ ? ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం, అది కోర్టుల కారణంగా ఆగిపోవడం నిరుద్యోగులను మోసగించటమే!

# బిఆర్ఎస్ లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిల రాజకీయం !

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడం అవసరం. ఇప్పుడున్న అంచనాల మేరకు ఒక్కసీటు కూడా రాదని అంటున్నారు. అయితే కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిస్తే తప్ప పార్టీ మనుగడ కష్టం. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. ఎంపిలుగా నిలబెడదామను కున్న వారు వెళ్లిపోయారు. చివరికి కష్టపడి అభ్యర్థులను వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా ఉంది. ఆ పార్టీ నుంచి టిక్కెట్ కోసం డిమాండ్ ఏర్పడింది. అధికార వైసిపికి కూడా టిక్కెట్ల డిమాండ్ ఉంది. అక్కడ వైసిపికి కూటమికి మధ్యన పోటాపోటీ ఉంది. కానీ తెలంగాణలో అలా లేదు. పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు 15 సీట్లు లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో పోటీ చేసేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ అత్యధిక ఎంపి సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టారు. రైతులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. అందుకే కెసిఆర్ తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. అయితన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలతో పోటీగా బీఆర్ఎస్ గెలుపు కోసం తమ అస్త్రశస్త్రాల సిద్ధం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 10-12 స్థానాలు గెలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీకి మళ్లీ మోదీ క్రేజే గెలుపు గుర్రమని భావిస్తోంది. గులాబీ పార్టీ గెలుపునకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఈ మూడు పార్టీలు తమ తమ బలాబలాలను సమీకరించుకుని 17 ఎంపీ స్థానాల్లో మెజార్టీ స్థానాలు గెలవడానికి కృషి చేస్తున్నాయి. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. గెలుపు తమదేనంటూనే... ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఈ ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలుతుందని ఓ పార్టీ అంటే, మరో పార్టీ ఈ ఎన్నికల తర్వాత కొన్ని పార్టీలు ఉనికి కోల్పోతాయని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా ఉత్తర, దక్షిణ తెలంగాణలో మెజార్టీ అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. ఈ లెక్కన దాదాపు 12 సీట్ల వరకు తాము గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలు, రాహుల్ గాంధీ పాదయాత్ర, బీజేపీ వ్యతిరేక గాలి తమకు కలిసి వస్తుందన్నది హస్తం పార్టీ అంచనా. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పాలనకు దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్ పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. బిజెపి కూడా కాంగ్రెస్ తమ ప్రదాన ప్రత్యర్తిగా చెబుతోంది. అందుకే ఈ రెండు పార్టీలు బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారవ సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 4 స్థానాల్లో మాత్రమే కమలం పార్టీ విజయం సాధించింది. రామాలయ నిర్మాణం, మోడీ హవాతో ఈ దఫా దశ తిరిగి పది స్థానాలకుపైగా తెలంగాణలో దక్కించు కుంటామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే మాత్రమే బీజేపీ నుంచి గెలిచారు. కాని 4 ఎంపీ స్థానాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సికింద్రాబాద్‌లలో గెలిచి బీజేపీ సంచలనం సృష్టించింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరిగా 10 స్థానాల వరకు గెలుస్తామని కమలం నేతలు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. బొటా బోటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థానాల్లో గెలవకపోతే ప్రభుత్వ మనుగడ కష్టమేనని కమలం నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు కామెంట్స్ చేస్తున్నారు.

# ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది

- కెసిఆర్ యాత్ర చేసినా ప్రజల్లో భరోసా వస్తుందా
- మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. పార్టీలో ఉండేవారు ఉండరు. ప్రధాన నేతలు జారుకుంటారు. అందుకే కెసిఆర్ మారోమారు రంగంఓలకి దిగారు. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. 39 అసెంబ్లీ స్థానాలు గెలవడంతో ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 1 లేదా రెండు స్థానాల్లోనే గెలుస్తుందని సర్వేలు చెప్పడంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పొగొట్టే ప్రయత్నంలో కేసీఆర్ ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు ఈ ఎన్నికల్లో గరిష్ట ఎంపీ స్థానాలు గెల్చుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ-బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో అంటే పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీనే అటు బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... లేక కమలం, గులాబీ పార్టీలు కలిసి తెలంగాణలో కాంగ్రెస్ కు చెక్ పెడతాయా అన్నది మాత్రం వేచిచూడాల్సిందే. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించ నున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం ఈసీకి దరఖాస్తు చేసుకున్నారు. బస్సుయాత్రలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేసీఆర్ పట్టుదలగా ఉన్నారు. మళ్లీ ఉద్యమ కేసీఆర్ ను చూపిస్తానని కేసీఆర్ ప్రకటన కూడా చేశారు. కేసీఆర్ బస్సు యాత్ర ద్వారా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మిగిలిన పార్టీల అధినేతలు పాల్గొన్నట్లే బహిరంగసభలు, రోడ్డుషోలు, ర్యాలీల్లో కేసీయార్ కూడా పాల్గొనటం సహజమే. ఎన్నికల ప్రచారం అని కాకుండా ఎండిన పంటలను చూసేందుకు పొల్లాల్లోకి వెళుతున్నారు. ఎక్కడ కనబడితే అక్కడ రైతులతో రోడ్లపైన, పొలాల్లోకి వెళ్ళి మరీ మాట్లాడుతున్నారు. నామినేషన్లు మొదలైన తర్వాత అంటే 22వ తేదీనుండి ఉదయం 11 గంటల వరకు పొలంబాటతో బిజీగా ఉండబోతున్నారు. మధ్యాహ్నం విశ్రాంతి తీసుకుని సాయంత్రం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు లేదా మూడు చోట్ల రోడ్డుషోలు, కార్నర్ మీటింగుల్లో పాల్గొనబోతున్నారు. ఖమ్మం, మహబూబ్ నగర్ వరంగల్లో నియోజకవర్గాల్లో భారీ బహిరంగసభల్లో పాల్గొనబోతున్నారు.ఇక ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత ఆయనను కలవడం కష్టంగా ఉండేదని అప్పట్లో మంత్రులు, ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసేవారు. మంత్రులు, ఎంఎల్ఏల పరిస్థితే ఇలాగుంటే ఇక మామూలు జనాలను పట్టించుకున్న పాపానపోలేదు. తాను జనాలను కలవదలుచుకున్నపుడు మాత్రమే కేసీయార్ పర్యటనలు చేసేవారు. అంతేకాని జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని పర్యటించింది చాలా తక్కువ. విపత్తుల సమయంలో కూడా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే పరామర్శించేవారు. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పత్తిరైతులు గిట్టబాటు ధరలకోసం ఆందోళనచేస్తే ఎవరూ పట్టించుకోలేదు. కామారెడ్డి మున్సిపల్ మాస్టర్ ప్లాన్ సహా అనేక అంశాల్లో ప్రజల ఆందోళనలను ఎప్పుడూ పట్టించుకోలేదు. అయితే ప్రతిపక్షంలోకి వెళ్లడంతో కేసీఆర్ ఇప్పుడు ప్రజల కోసం బయలుదేరుతున్నారు. బహింగసభల వల్ల ప్రయోజనం ఉండదని నేరుగా ప్రజల్ని కలవాలని అనుకుంటున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గనుక ఆశించిన ఫలితాలు రాకపోతే పార్టీ పరిస్థితి ఎలాగుంటుందో ఎవరు చెప్పలేకపోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. పోటీ ప్రధానంగా కాంగ్రెస్-బీజేపీ మధ్యే అనే ప్రచారం పెరిగిపోతోంది. బీఆర్ఎస్ అభ్యర్థులు కూడా ప్రచారంకూడా అంతంతమాత్రంగానే సాగుతోంది. క్యాడర్ సహకారం లేకపోవడంతో అభ్యర్థులు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. ఇప్పుడు కేసీఆర్ మళ్లీ తన మాటలతో పార్టీని కాపాడుకునేందుకు రంగంలోకి దిగుతున్నా ఆదరణ వస్తుందా అన్నది అనుమానమే.



# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలి





- **ఇంటింటి ఎన్నికల ప్రచారంలో వైసీపీ నేతలు**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

పేదలందరికీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండలంలోని దొడ్డిమేకలలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నేత గజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో, కల్లుకుంటలో గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్, వైసీపీ నేత సత్యగౌడ్ ఆధ్వర్యంలో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ నేతల ఎన్నికల ప్రచారానికి ఆయా గ్రామాల ప్రజలు నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి, గ్రామ సర్పంచులు చంద్రశేఖర్, ఇస్మాయిల్, వైస్ ఎంపీపీ ఇర్ఫాన్ దేశాయ్, ఎంపీటీసీ మల్లేష్ ప్రతి ఇంటికి వెళ్లి గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, మీ కుటుంబాలకు జగన్ నుండి మేలు జరిగి ఉంటే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డికి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యలకు ఓటు వేసి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని సూచించారు. టీడీపీ నేతలు చెప్పే మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దని, చంద్రబాబు ఇచ్చిన మాట మీద నిలబడే మనిషి కాదని వివరించారు. ఆరు గ్యారెంటీల పేరుతో మరోమారు ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు మాయ చేస్తున్నారని ప్రజలకు వివరించారు. అవ్వాతాతలకు ఇళ్ల వద్దకు పింఛన్లు అందకుండా చంద్రబాబు కుట్రలు చేశారని గుర్తు చేశారు. ప్రతి నెల ఒకటో తారీఖునే తెల్లవారక ముందే మీ ఇంటి ముంగిటకు పింఛన్ రావాలంటే జగన్ కు మళ్లీ పట్టం కట్టాలని హితవు పలికారు. టీడీపీకి ఓటు వేస్తే 2014 నుండి 2019 వరకు సాగిన దుష్ట పాలన వస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు తెర మీదకు వస్తాయని స్పష్టం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని నాల్గోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రఘురామ్, పూజారి ఈరన్న, విజేయేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, కేపీ యల్లప్ప, ముక్కరన్న, అర్లప్ప, భాస్కర్, రామలింగప్ప, మహబలేశ్వర్, ఉచ్చప్ప, నరశింగప్ప, షేర్ ఖాన్, లక్ష్మన్న, విజయ్ కుమార్, లోకయ్య, సుధాకర్, ప్రసాద్, కొరవ సుందరం, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచక పాలనకు చరమ గీతం పాడండి





- **ఇంటింటి ఎన్నికల ప్రచారం టీడీపీ నేతలు**
- **మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి తాగునీటి సమస్య పట్టదా**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని, రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ అధినేత చంద్రబాబుకు పట్టం కట్టాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు పిలుపునిచ్చారు. శనివారం పెద్దకడబూరు మండలంలోని కంబళదిన్నెలో శనివారం రెండోరోజు మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరుపున టీడీపీ నేతలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టీడీపీతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంటింటి ఎన్నికల ప్రచారానికి వెళ్లిన టీడీపీ నేతలకు కంబళదిన్నె గ్రామ ప్రజలు తమ సమస్యలను వివరించారు. తాగడానికి గుక్కెడు మంచినీళ్ల కోసం అష్టకష్టాలు పడుతున్నామని టీడీపీ నేతల ముందు ఏకరువు పెట్టారు. ఎన్నో ఏళ్లుగా తాగునీటి కష్టాలు పడుతున్నా ఎన్నికల సమయంలో మాత్రమే తమ ఇళ్లకు వచ్చి ఓట్లు అడిగి వేయించుకుంటున్నారని, తర్వాత పట్టించుకోరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కంబళదిన్నె గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించి రోగాల బారిన పడుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని తెలిపారు. సమస్యలు విన్న టీడీపీ నేతలు టీడీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి ఇక్కడి సమస్యలను గాలికి వదిలేశారని, అలాంటి బాలనాగిరెడ్డికి మే 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీలందరూ ఐక్యంగా ఉంటూ మీ బిడ్డ రాఘవేంద్రరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. టీడీపీకి ఓటు వేస్తే భవిష్యత్తులో ఆరు గ్యారెంటీ పథకాలతో అందరికీ మేలు చేకూరుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈరప్ప నాయుడు, భీమ్ రాయుడు, తాయన్న, లక్ష్మన్న, శ్రీనివాసులు, హేబేలు, ముక్కన్న, యంకన్న, కంబగిరి, సంజీవయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడుమూరు అన్న వైఎస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అందే మీనా కుమారి నామినేషన్

**కర్నూలు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అందే మీనా కుమారి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ ఆధ్వర్యంలో నిరాడంబరంగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిజమైన వైయస్సార్ అభిమానుల పార్టీ అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅన్నారు .వైయస్సార్ అభిమానులందరూ ఓటు వేసి తనను కోడుమూరు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అధికారం కోసం కాదని, ప్రజా సేవ చేసేందుకే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. కోడుమూరు ప్రజల ఆడబిడ్డగా, అక్క చెల్లిగా ప్రజలందరూ తనను ఆదరించి ,ఆశీర్వదించి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అందే మీనా కుమారి విజ్ఞప్తి చేశారు. అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం నగర అధ్యక్షులు బంగి సురేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక



**పెద్దకడబూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు రాముడు, చిలకలడోన గోపాల్, బైచిగేరి పెద్ద యేసు, రంగస్వామి, వెంకటేష్, గంగుడు, పాండు, హనుమంతు, చాకలి తమ్మన్న, కుమ్మరి భూషప్ప, ఏద్దుల ఈరన్న, నాగరాజు, తెలుగు శేషు, కృష్ణ, పోతురాజు కృష్ణ, బసవ, బుల్లి గోవిందు, హరికృష్ణ, చాకలి నాగరాజు, ఉసెని, చేదు గోవిందు, ఎంకప్ప మరియు ఇతర కుటుంబాలు మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సమక్షంలో శనివారం టిడిపిలో చేరారు. వీరికి రాఘవేంద్రరెడ్డి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో మంత్రాలయంలో రాఘవేంద్రరెడ్డి విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాయన్న, దాసప్ప రెడ్డి, ఎద్దుల నర్సప్ప, సర్దార్ బాషా, నాగప్ప, షాదీక్ బాషా , బిటి తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## 27 సంక్షేమ పథకాలను అట్టకెక్కించిన జగన్మోహన్ రెడ్డిని ఓడిస్తాం

- **మాల సంఘాల జేఏసీ నేత ఎనుముల రాజకుమార్**



**కర్నూలు, ఏప్రిల్ 20(శ్రీచక్ర):**

దళితుల ఓట్లతో అత్యధిక మెజార్టీతో గెలిచిన జగన్మోహన్ రెడ్డి దళితులను ఆర్థికంగా, పారిశ్రామికంగా ఎదగకుండా చేసారని, ఎస్సీ కార్పొరేషన్ నిధులను నిర్వీర్యం చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదని మాల సంఘాల జేఏసీ నేత ఎనుముల రాజకుమార్ అన్నారు. శనివారం నగరంలోని అంబెద్కర్ భవన్లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో దళితుల సంక్షేమ పథకాలను అట్టెక్కించిన జగన్మోహన్ రెడ్డిని ఓడిస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ నిధి పేరుతో ఉన్న విదేశీ విద్యను జగనన్న విదేశీ విద్య పేరు పెట్టడం వారి మూర?త్వానికి నిదర్శనం అన్నారు. దళితులపై వైసిపి నాయకులు దాడులు చేస్తున్నా.. వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో కర్నూల్ టౌన్ మరియు జిల్లాలో కానీ మాలలకు నామినేటెడ్ పోస్టుల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా మాలలు గమనించి కూటమి అభ్యర్థి టీజీ భరత్ ను లక్ష మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కర్నూల్ ను ఎంతో అభివృద్ధి చేసేందుకు టిజి భరత్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మాలల కులవృత్తి అయినటువంటి ఎట్టిమాల బ్యాగరి స్మశాన కార్మికులకు పెన్షన్ ఇవ్వమని అడిగినప్పుడు సానుకూలంగా స్పందించిన నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో దళిత నాయకులు ఈటె జమ్ములృ, కుమ్మరి రత్న స్వామి, కందుకూరి విజయలక్ష్మి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

**మంత్రాలయం, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**



మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన న్యాయవాది విజయ్ కుమార్ ఆధ్వర్యలో వైసీపీ దళిత నాయకులైన బాలరాజు, దేవరాజు,నర్సప్ప, అంటోనీ, ముక్కిరప్ప,బొజ్జప్ప, శేఖర్, రాజు, మురిని ముక్కిరయ్య, నర్సన్న, ఆశీర్వాదం, తిక్కయ్య, యేసురాజు, బంగార్రాజు,చంద్రప్ప, ప్రసాద్ నాగరాజు,గోపి దేవధానం, ఎస్సికాలనీ లోని చిదానంద ఆధ్వర్యంలో మాల 30 కుటుంబాల వైసీపీ కార్యకర్తలు రామలింగ, తలారి హనుమంతు,చిన్నరామలింగప్ప,రాయుడు, శివరాముడు, కరెన్న,హనుమంతు, నారాయణ,వీరేష్,సిద్ధూ, మల్లికార్జున, మునిస్వామి, హనుమంతు, ఉసెని, వీరేష్, తిమ్మప్ప, రామయ్య, యాగంటి నాగరాజు, హనుమంతు, బంగారయ్య ముక్కారప్ప, చిన్న పక్కిరయ్య శనివారం టీడీపీ లో చేరారు. వీరి తెదేపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి , యువ నాయకులు రామకృష్ణ రెడ్డి లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అన్నారు. మంత్రాలయం నియోజక అభివృద్ధి రాఘవేంద్ర రెడ్డితోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏసోబు , తదితరులు ఉన్నారు.

## మంత్రాలయంలో వైసీపీ ఇంటింటా ప్రచారం




**మంత్రాలయం,ఏప్రిల్ 20,(శ్రీచక్ర) :**

ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్సీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారాన్ని మండల కేంద్రంలోని రామచంద్రనగర్ కాలనీలో శనివారం పర్యటించారు. మే 13వ జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్సీపీ నేత లు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య లు ఇంటింటికీ వెళ్లి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచ్ హొటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసీ అన్ని కులాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రుని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థం స్థానిక ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి శనివారం వచ్చారు. వీరి పిఆర్వో హొన్నళ్ళి వ్యాసరాజాచార్ స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనన్ని దర్శించుకొని మంగళహారతి ఇచ్చి మొక్కలు తీర్చుకున్నారు. పూర్వపు పీఠాధిపతులు శ్రీ సుజయీంద్రతీర్థుల, శ్రీ సుయతీంద్రతీర్థుల శ్రీ సుశమీంద్రతీర్థులు, బృందావనాలను దర్శించుకుని హారతి ఇచ్చారు. వారికి పీఠాధిపతులు సుభదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి, ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట వైఎస్సార్ సిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, బాపురెడ్డి, రాముడు, ప్రాణేష్, తదితరులు ఉన్నారు.

## తెదేపా కార్యకర్తల సమక్షంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకులు




**మంత్రాలయం, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

మంత్రాలయం ఉమ్మడి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి నియోజకవర్గం మాధవరం పార్టీ ఆఫీస్ లో శనివారం కాబోయే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ,తెదేపా యువ నాయకులు రామకృష్ణ రెడ్డి, కర్నూల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, మాజీ డిసిసి నీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబు జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేషాచలం అడవుల్లో మంటలు

**శేషాచలం, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

వేసవి కాలం వచ్చిందంటే చాలు.. అగ్నిప్రమాదానికి సంబంధించిన న్యూస్ ను ఎక్కువగా వింటుంటాం. తాజాగా తిరుమల శేషాచలం అడవుల్లో కార్చిచ్చు ఎగిసిపడింది. రాష్ట్రంలో కొన్నిరోజులుగా మండుతున్న ఎండల నేపథ్యంలో తిరుమల కొండల్లో మరోసారి మంటలు రాజుకోవడంతో ఆ ప్రాంతమంతా భారీగా పొగ కమ్ముకుంది. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల అడవులలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తిరుమల నుంచి పాప వినాశనం మార్గంలో పార్వేటి మండపానికి కూతవేటు దూరంలోని అటవీ ప్రాంతంలో కార్చిచ్చు రేగింది. మంటలు భారీ ఎత్తున ఎగిసి పడ్డాయి. వెంటనే గుర్తించిన టీటీడీ ఫారెస్ట్ , వైల్డ్ లైఫ్ అధికారులు ఫైరింజన్లతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఈ ప్రాంతం పార్వేట మండపం శ్రీగంధం ప్లాంటేషన్ సమీపంలో ఉంది. ఘటనా స్థలంలో ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

# కర్నూలు అభివృద్ధికి కృషి చేస్తా.. టి.జి భరత్

- **ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించుకుందాం: బీజేపీ నాయకులు**

**కర్నూలు, ఏప్రిల్ 20(శ్రీచక్ర):**

కర్నూలు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎన్డీఏ కూటమి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ కర్నూలు అసెంబ్లీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం మౌర్య ఇన్ లో నిర్వహించారు. శనివారం ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు, బీజేపీ నేత టీజీ వెంకటేష్, కర్నూల్ ఎన్డీఏ కూటమి ఎమెల్యే అభ్యర్థి టీజీ భరత్, టిడిపి ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన టీజీ భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీజేపీ నాయకులు.. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వెనుకబడిపోయిన కర్నూలు నగరాన్ని టీజీ భరత్‌ను గెలిపించి అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. టిజి భరత్ మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజాసేవ చేసేందుకు వస్తున్న తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా





ఇంఛార్జ్ అంకాల్ రెడ్డి, కర్నూల్ అసెంబ్లీ కన్వీనర్ సూర్య ప్రకాష్, జనసేన కర్నూల్ ఇంఛార్జ్ అర్షద్, బీజేపీ రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రటరీ హుస్సేన్, బీజేపీ సీనియర్ నాయకులు రామస్వామి, కపిలేశ్వరయ్య, రంగస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జొహరాపురాన్ని అభివృద్ధి చేస్తా: కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

- **జొహరాపురంలో టీజీ భరత్ భరోసా యాత్ర**







**కర్నూలు. ఏప్రిల్ 20(శ్రీచక్ర):**

మునుపెన్నడూ లేనివిధంగా జొహరాపురాన్ని అభివృద్ధి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శనివారం రాత్రి టీజీ భరత్ భరోసా యాత్ర పేరుతో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా స్థానికులు టీజీ భరత్‌తో సమస్యలు మొరపెట్టుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ.. కర్నూల్ నగరంలో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. అన్ని వార్డులతో పోలిస్తే ఈ ప్రాంతం వెనుకబడిపోయిందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎక్కువ భాగం నిధులు జొహరాపురానికి కేటాయించి ఈ ప్రాంతం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. వీధుల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించి ప్రజలకు మెరుగైన జీవితం అందిస్తానని పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తానని తెలిపారు. తమ పార్టీ సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టో అమలైతే అందరి జీవితాలు బాగుపడతాయన్నారు. తాను రూపొందించిన ఆరు గ్యారెంటీలు అమలు చేసి కర్నూలు ప్రజలకు 20 ఏళ్ల అభివృద్ధిని అందిస్తానని చెప్పారు. ఐదేళ్లు పరిపాలించిన వైసీపీ నాయకులు అభివృద్ధిని మర్చిపోయారని విమర్శించారు. మరో రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం రాబోతుందని టీజీ భరత్ చెప్పారు. కర్నూలులో తనను గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలను కోరారు. మే 13వ తేదీన తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కార్పొరేటర్ పద్మాలత రెడ్డి, జనసేన ఇంచార్జి అర్షద్, టిడిపి నేతలు బాబ్జి, వినోద్ చౌదరి, చంద్ర మోహన్, మల్లి గౌడ్, ప్రమోద్, ఆనంద్, మద్దయ్య, అబ్రహం, ఫయాజ్, సతీష్, జనార్దన్, శంకర్, శేఖర్, చిన్న, అనిల్, షాబాన, నాగన్న, మోహన్, చంద్రమోహన్, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 150 కంటే తక్కువే..

**బాగల్పూర్ :** బిహార్ లోని బాగల్పూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ. బీజేపీ నేతలు మరోసారి అధికారం లోకి వస్తామన్న భ్రమలో ఉన్నారని విమర్శించారు. బీజేపీకి 150 కంటే తక్కువ సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే మోదీ అవినీతి స్కూల్‌కు తాళం పడుతుందన్నారు రాహుల్. దేశం సంపదను మోదీ ముగ్గురు బడా వ్యాపారవేత్తల చేతిలో పెట్టారని తీవ్ర విమర్శలు చేశారు రాహుల్‌గాంధీ. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఆర్థిక సర్వేతో కులగణన చేసి దళితులు , ఓబీసీలకు న్యాయం చేస్తామని ప్రకటించారు.

## బాలనాగిరెడ్డి గెలుపు కోసం బీసీ లంతా ఒక్కటవుతాం



**మంత్రాలయం, ఏప్రిల్ 20,(శ్రీచక్ర) :**

మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గెలుపు కోసం వగరూరు గ్రామంలోని బీసీ సోదరులంతా ఒక్కటవుతామని బీసీ సోదరులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి నేతృత్వంలో, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. సాగు, తాగు నీటి ని సకాలంలో అందించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో మరోసారి ఎమ్మెల్యే గా బాలనాగిరెడ్డి నే గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## మా సోదరుడిని మరోసారి ఎమ్మెల్యే గా గెలిపించండి



**మంత్రాలయం, ఏప్రిల్ 20,(శ్రీచక్ర) :**

మే 13న జరిగే ఎన్నికల్లో మరోసారి మా సోదరుడు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామరెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండల కేంద్రంలోని సుజయింద్ర నగర్ లో సాయంత్రం వైఎస్సార్సీపీ నేత లు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పెట్రోలు బంక్ శీనన్న ఆధ్వర్యంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య నేతృత్వంలో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాల ను వివరించి ఎంపీ అభ్యర్థిగా బివై. రామయ్య, ఎమ్మెల్యే గా వై. బాలనాగిరెడ్డి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రామచంద్ర నగర్ లో వైఎస్సార్సీపీ నేత లు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హొటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ అన్ని కులాల వారు పాల్గొన్నారు.

### బాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరిస్తూ బాబు వస్తే మన భవిష్యత్తు గ్యారంటీ అని చెప్పిన గౌరు చరిత రెడ్డి




**కల్లూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు కల్లూరు అర్బన్ 34 వ వార్డు కృష్ణారెడ్డి నగర్ సాయిబాబా గుడి కాలనీలలో పర్యటించి ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు, ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థికి రెండు ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు జిల్లా కోశాధికారి పియు మాధన్న, డివి చంద్ర,నవీన్,భాస్కర్ గౌడ్, బీసన్న,రంగప్ప,తులసి కృష్ణ,మహేష్,శివ, పాణ్యం తెలుగు అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,బిజెపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, మధన మోహన్ ఆచారి,అర్బన్ వార్డ్ ఉపాధ్యక్షుడు పెద్ద బిచు పల్లి, కల్లూరు మాజీ ఎంపీపీ వాకటి మాదేశ్, సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,అర్బన్ నాయకులు కురువా ధనుంజయ,కెత్తూరు మధు,రవి ప్రకాష్ రెడ్డి,గిరి, సుంకన్న,ఎల్లప్ప, నెర్వాడ జాఫర్,తలారి కృష్ణ,అశోక్,మైనారిటీ నాయకులు సల్మాన్,మహిళా నాయకురాలు సువర్ణ,రమణమ్మ,మరియు టీడీపీ బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేతర శక్తులను అడ్డుకోవాలి






- మతాంతరీకరణ దేశ భద్రతకే ప్రమాదకరం
- స్వామీజీల పిలుపు

కడప, ఏప్రిల్ 20(శ్రీచక్ర):

సమాజంలో ధర్మానికి హాని కలిగించే శక్తులను అడ్డుకోవాలని, మతాంతరీకరణ దేశ భద్రతకు పెను ప్రమాదమని, ఈ దేశాన్ని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవలసిన ముఖ్యమైన భాధ్యత హిందూ సమాజంపై ఉన్నదని పూజ్య స్వామీజీలు పిలుపునిచ్చారు. విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో కడప శివారులోని శ్రీ లలితా పంచాయతన దేవాలయం నందు శనివారం ఏర్పాటు చేసిన ధర్మాచార్యుల సమావేశంలో స్వామీజీలందరూ ముక్త కంఠంగా ఈ అంశంపై వారి వారి స్వీయానుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి చిన్మయా మిషన్ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ తురీయానంద స్వామీజీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ మార్గదర్శక మండలి సభ్యులు అచలానందాశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామీజీ మాట్లాడుతూ ధర్మ వ్యాప్తికి ప్రతి మఠాలు, పీఠాలు గ్రామాలలో పర్యటించాలని సూచించారు. తిరుపతి లలితా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వస్వరూపానంద స్వామీజీ మాట్లాడుతూ మన ధర్మాన్ని సామాన్యుల వద్దకు తీసుకువెళ్ళాలన్నారు. తిరుపతి రామకృష్ణ మఠం పీఠాధిపతులు శ్రీ సుకృతానంద పురి స్వామీజీ మాట్లాడుతూ విద్య ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి అందరం కలిసి పనిచేద్దామన్నారు. భాగ్యనగర క్షేత్ర సంఘటనా కార్యదర్శి గుమ్మళ్ళ సత్యంజీ మాట్లాడుతూ మతాంతరీకరణ వల్ల జరుగుతున్న ప్రమాదాలను వివరించి, వారిని స్వధర్మం లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. దక్షిణాంధ్ర ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు, దక్షిణాంధ్ర ప్రాంత సహకార్యదర్శి కోటేశ్వరరావు, ధర్మాచార్య ప్రముఖ్ బి.రాం మహేశ్, స్వామి శివరామానంద సరస్వతి, మాట్లాడుతూ తి.తి.దే. ప్రతి సంవత్సరం ధర్మాచార్యుల సదస్సు ఏర్పాటుతో పాటు ప్రణాళికా బద్ధంగా ధర్మప్రచారాన్ని విస్తృత పరచాలని ఆ బాధ్యతను విధిగా పాటించాలన్నారు. బ్రహ్మం గారి మఠం ఈశ్వరీయ మఠం పీఠాధిపతులు శివ స్వామి వివిధ జిల్లాల నుండి వచ్చిన 50 మంది స్వామీజీలు తమతమ అభిప్రాయాలను వెల్లడించారు.




# జై భీమ్ రావ్ భారత్ పార్టీ తరుపున భారీ ర్యాలీ గా వెళ్లి ఆర్.ఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన కరుణాకర్ యాదవ్

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :

స్వాతంత్ర్యం వచ్చి సుమారు 80 సంవత్సరాలు అవుతున్నప్పటికి ప్రొద్దుటూరు లో రాజ్యాధికారం అగ్రకులాలలో ఒకటే కులంలోని నాలుగు కుటుంబాల మధ్య రాజ్యాధికారం ఉండటం బాధాకరమని జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరుణాకర్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికి 16 సార్లు ప్రొద్దుటూరు లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 16 సార్లు అగ్రకులస్తులే రాజ్యాధికారం చేపట్టారని, ప్రొద్దుటూరు లో వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని అయన తెలిపారు. ప్రొద్దుటూరు లో ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి ఒక్కొక్కరు 200 కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధపడుతున్నారు.ఆ డబ్బులు అంతా ప్రజల డబ్బులే అన్నారు. కాబట్టి డబ్బులు తీసుకోవాలని, మద్యం ఇస్తే తాగేవారు మద్యం తీసుకోవాలని, బిరియాని తిని ఓట్లు మాత్రం బహుజన ముద్దు బిడ్డకు ఓట్లు వేయాలని కోరారు. ప్రొద్దుటూరు లో విత్తనం వేశానని, ఓట్లను నీరుగా మార్చి విత్తనానికి నీరు అందించి బ్రతికించుకుంటే ఏ 10 సంవత్సరాలకో అది మొక్కై మానై ప్రజలకు నీడను ఇస్తుందని,తర్వాత కాయలు కాస్తే ఆకలిని తీరుస్తుందని కాబట్టి తనకు ఓట్లు వేసి నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. రాష్ట్ర చరిత్రలోనే ఎవరు ఏర్పాటు చేయని మ్యానిఫెస్టో ను ప్రొద్దుటూరు మేనిఫెస్టో రూపొందించామని చెప్పారు. బ్రతికించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి,మైనారిటీ కు ఒకటి అర నామినేట్ పదవులు ఇచ్చు,పదవుల్లో ఉన్న పవర్ మాత్రం వారిదగ్గరే ఉంచుకుంటున్నారు. పవర్ లేని పదవులు మాకెందుకని ఆయన మండి పడ్డారు. ప్రొద్దుటూరు పట్టణాన్ని అగ్రకులాల్లో కొంతమందికి దత్తత ఇవ్వలేదని తెలిపారు. ప్రొద్దుటూరు లో టీడీపీ, వైస్సార్సీపీ బహుజనులకు కనీసం ఎమ్మెల్యే టికెట్ కూడా కేటాయించకుండా అవమానిస్తుందని ఈ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. జెండాలు మోసేది, కేసులు బనాయించుకునేది, తమ బహుజనులు ఐతే ఖద్దరు చొక్కాలు వేసుకొని తమపై పెత్తనం చూస్తే నవ్వు వస్తుందని, ఓట్లు మావి, సీట్లు మీవా అని ప్రశ్నించారు. తాను ప్రొద్దుటూరు లో బ్యానర్లు వేస్తే నాపై బెదిరింపులు పాల్పడ్డారని తాను భయపడే వ్యక్తిని కానని స్పష్టం చేశారు. తాను అదరను, బెదరనను, ప్రశ్నించకపోతే ప్రతి వారు భేదిరించేవారిదే రాజ్యమవుతుందని అన్నారు. రాజకీయ నాయకులు మాట విని కొంతమంది అధికారులు తప్పుడు పనులు చేస్తున్నారని ఇటువంటి అధికారులు చట్టం ముందు నిలబెడతామన్నారు.బహుజనుల కోసం తన ప్రాణాన్ని అడ్డుపెట్టైన రాజ్యాధికారం పొందడానికి కృషి చేస్తానని అన్నారు. తనపై హత్యా ప్రయత్నం చేసినప్పుడు కూడా భయపడలేదని, కత్తెర్లు, ఇస్త్రీ పెట్టలు ఇచ్చి, బహుజనులను ఉద్ధరించామంటే బహుజనులం ఊరుకోమన్నారు. పూలే, అంబేద్కర్ కలలు కన్న సమాజం కోసం పోరాడుతామన్నారు. ఎన్నికలు గుర్తుకు వచ్చినప్పుడు జయహో బీసీ అని చంద్రబాబు, నా బీసీ, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ అంటూ నాటకాలు ఆడుతున్నారన్నారు. ప్రొద్దుటూరు లో మహిళా ఎస్.ఐ పై దాడి చేస్తే ఇంత వరకు అతీ లేదు గతీ లేదని, కొప్పర్తి సెజ్ ల విషయం లో అగ్రకులాల వారికే 100 ఎకరాలు ఇచ్చారని, మరి బహుజనులకు ఎన్ని ఎకరాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చెయగలరా అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి కరుణాకర్ యాదవ్ మండి పడ్డారు.




# బీసీ కార్పొరేషన్లు వైసీపీ నిర్వీర్యం

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :

బిసి కార్పొరేషన్లను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని టిడిపి బీసీ నాయకులు చల్ల రాజగోపాల్ యాదవ్ తెలిపారు.టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. శనివారం స్థానిక గోపవరం పంచాయితీ లో కాల్వకట్టలో వైసీపీ నుండి ఆదినారాయణ యాదవ్, మాజీ ఎంపిటీసి నాగలక్షుమ్మ, వారి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ లో చేరికలు ఆనందకరమన్నారు. 2018లో తాను టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా వున్న సమయంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరితే, ఆయన డాక్టర్ నూకా బాలాజీ అధ్యక్షతన ఏర్పాటు చేశారని, కానీ జగన్ ప్రభుత్వం రాగానే దానిని నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. యాదవులు ఏ పార్టీకైనా విధేయులై ఉంటారని ప్రొద్దుటూరు లో గతంలో వరదరాజులరెడ్డి హయాంలో కాకుండా ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కనిపించడం లేదన్నారు. ప్రజలు రానున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



## ప్రొద్దుటూరు ఎమ్మెల్యే పాలనకు విసిగిపోయిన ప్రజలు



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :

పొద్దుటూరు ఎమ్మెల్యే పాలనకు ప్రజలు విసిగిపోయారని సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని గెలిపించాలని కడప పార్లమెంటరీ టిడిపి అభ్యర్థి చదివిరాళ్ల భూపేష్ రెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి కోరారు. ప్రజలకు తెలపాలని కడప పార్లమెంటరీ టిడిపి అభ్యర్. శనివారం స్థానిక తిమ్మయ్య కళ్యాణ మండపంలో దైవ సహాయకులతో టిడిపి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఏవిధంగా క్రైస్తవ సోదరులకు ఏయే పథకాల ద్వారా సహాయం చేశారని గుర్తు చేసుకోవాలని, ఆ పథకాలన్నీ కొనసాగాలంటే టిడిపిని తిరిగి గెలిపించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు సారథ్యంలోనే సాధ్యమన్నారు. ప్రొద్దుటూరు లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రాచరిక పాలనతో విసిగిపోయిన ప్రజలు తిరిగి వరదరాజులరెడ్డి ని కోరుకుంటున్నారని వివరించారు. కావున ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికలలో టిడిపి ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థి గా నంద్యాల వరదరాజులరెడ్డి ని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో ప్రశాంత వాతావరణం కావాలని కోరుకుంటున్న ప్రజలు తనను ఎమ్మెల్యే అభ్యర్థి గా సర్వేల ద్వారా కోరుకుంటున్నారని వివరించారు. గతంలో తాను ఎమ్మెల్యే గా వున్న సమయంలో, అధికార పార్టీ ఇంచార్జ్ గా వున్న సమయంలో ప్రొద్దుటూరు లో శాంతియుత వాతావరణం ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. చంద్రబాబు 14 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధిని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, దైవ సహాయకులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## రాచమల్లుకు మద్దతుగా తనయుడు రాఘవేంద్రుడు ఎన్నికల ప్రచారం

- అపార్ట్మెంట్లలో వైసీపీని గెలిపించాలని కోరిన రాఘవేంద్ర

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :



మే 13 వ తారీకున జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రొద్దుటూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మద్దతుగా ఆయన తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి, మేనల్లుడు పాతకోట విజయ్ రెడ్డి మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులలో గల అపార్ట్మెంట్లలో, గోపవరం పంచాయతీలోని పొట్టిపాడు రోడ్డు లోని అపార్టుమెంటులలో ప్రతి గడప తొక్కి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యేగా మరొకసారి రాచమల్లుకి, ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రతి ఒక్క ఓటరుని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు భారీగా యువకులు కూడా పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మునిసిపాలిటీ పరిధిలోని 36వ వార్డు సూపర్ బజార్ రోడ్డు, గీతాశ్రమం వీధులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేనే ఏపీని అభివృద్ధి చేయగలమని, జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లా తయారైందని వివరించారు. రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, నాగరాజు, తిరుమలనాథ్, ఉమ్మడిశెట్టి సత్యం, కుంటుమల్ల బాలయ్య, చెన్నా కృష్ణమూర్తి, నరసింహులు, వెంకటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, తిరుమలయ్య, సుధాకర్, భోగా వీరయ్య, వెంకటకొండయ్య, అంజి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అభివృద్ధి కాంక్ష, తన నాయకత్వ పటిమ చూసి పార్టీలో చేరికలు



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

చంద్రబాబు అభివృద్ధి కాంక్ష, తన నాయకత్వ పటిమ చూసి పార్టీలో చేరికలు ఆనందకరమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం గోపవరం పంచాయితీ కాల్వకట్టలో వైసీపీ నుండి ఆదినారాయణ యాదవ్, మాజీ ఎంపిటీసి నాగలక్షుమ్మ, వారి అనుచరులు 40 కుటుంబాలు టిడిపి లో చేరారు. వీరందరికీ పార్టీ కండువా లను వరదరాజులరెడ్డి, నాయకులు కొండారెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు నుండి చంద్రబాబు నాయుడు తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రొద్దుటూరు ప్రజల అభీష్టం మేరకు ఎంపిక చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి జరిగాయని వివరించారు. కావున ప్రజలు రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ గా భూపేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచి శివ చంద్రారెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నాయకులు పొట్టు లక్ష్మి రెడ్డి, బిసి నాయకులు బొర్రా రామాంజనేయులు, ఆవుల రాజ, కామిశెట్టి బాబు, పగిడాల దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పెంచలకోన క్షేత్రంలో స్వామి అమ్మవార్ల కనులు విందుగా కళ్యాణోత్సవం





**రాపూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రంలో స్వయంబుగా వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శనివారం సందర్భంగా ఉదయం 4.00 గంటలకు అభిషేకం 10:30 కు స్వామి అమ్మవార్లకు కళ్యాణ్ మహోత్సవం మరియు శ్రీవారి వసంత ఉత్సవాల సందర్భంగా సాయంత్రం 6.00 గంటలకు అనుజ్ఞ విశ్వ కేశనారాధన,పుణ్య హవాచనం, రక్షబంధనం, అంకురార్పణ, ప్రధాన అర్చకులు, వేద పండితుల, మంత్రోచ్ఛారణతో, వైభవంగా నిర్వహించారు భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూ లైన్ లో ఏర్పాట్లు మంచినీరు సరఫరా అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.

## ట్యాక్స్ సిటీని.. ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్..

- **బెంగళూరులో కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు**

**బెంగళూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలోని చిక్కబల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ట్యాక్స్ సిటీని కాంగ్రెస్ ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. వ్యవసాయం నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు బడ్జెట్‌లో కోత పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ దృష్టి కేవలం అవినీతిపైనే ఉందన్న మోదీ, బెంగళూరు సమస్యలపై కాదన్నారు. అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. కాంగ్రెస్, భారత్ కూటమి పాలనలో కర్ణాటకలో బాంబులు పేలుతున్నాయన్నారు. భజన, కీర్తనలు చేస్తున్న వారిపై దాడులు జరుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న ప్రధాని.. మోదీ లక్ష్యం దేశాభివృద్ధే అన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దాడులు చేస్తున్నారు, అభివృద్ధి పనుల్లో బీజేపీ బిజీగా ఉందన్నారు.

# ఉపాధి హామీలో ఉపాధి ఎక్కడ





- **దినసరి కూలి 70 నుంచి 100 రూపాయలు మాత్రమే**
- **ఎండలకు చేతులు బొబ్బలు వస్తున్నాయంటున్న మహిళలు**
- **మజ్జిగ లేవు కనీసం మంచినీళ్లు కూడా లేవని వాపోయిన మహిళలు**

**పామూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు ఉపాధి కల్పిస్తుంది. కానీ కేంద్ర ప్రభుత్వ విధానాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నట్లు లేదని పలువురు ఉపాధి కూలీలు తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఉపాధి కూలీ మహిళలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రోజుకి 300 ఉపాధి కూలీ ఇస్తున్నాం అంటుంటే స్థానికంగా మాత్రం దినసరి కూలీ 70 నుంచి 100 రూపాయలు మాత్రమే తమకు వస్తున్నట్లు మహిళలు ఆరోపించారు. మండుటెండలో కనీసం మజ్జిగ, మంచినీళ్ల సౌకర్యం లేకపోయినా కూడా ఉపాధి కూలీ కోసం పనిచేస్తున్నామని వారన్నారు. ఎండలకు చేతులకు బొబ్బలు కూడా వచ్చినట్లు తెలిపారు. ఇంత శ్రమ చేస్తున్న కనీస దినసరి కూలీ రాకపోవడం బాధాకరమైన విషయమని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీలను ఆదుకోవాలని వారు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# కొనసాగుతున్న కండువాల పండుగ





- **ఉదయం వైసిపి,సాయంత్రం టిడిపి**
- **విస్తు పోతున్న నాయకులు, ప్రజలు**

**పామూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

ఎన్నికల సమయం అయినందున పామూరులో కండువాల పండుగ కొనసాగుతుంది. ఉదయం ఒక పార్టీ కండువా కప్పుకోవడం, సాయంత్రం ఆ కండువా తీసేసి మరొక పార్టీ కండువా కప్పుకోవడం కొనసాగుతుంది. శనివారం ఉదయం టిడిపిని వీడి వైసీపీలో చేరిన సిద్ధవటం మాలకొండ రెడ్డి సాయంత్రానికి యధావిధిగా టిడిపి కండువా కప్పుకోవడం జరిగింది. సిద్ధవటం ను వైసీపీలో చేర్పించడానికి కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, అంచూరి సత్యం రెడ్డి, షేక్ చాంద్ బాషా బుజ్జి భాయ్, గాయకవాడ సుభాషిణి, పద్మా లు కృషిచేసి శనివారం ఉదయం వైసీపీ కండువా కప్పారు. సాయంత్రానికి బైరెడ్డి జయరాంరెడ్డి, బోయళ్ళ నారాయణరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మెంటా నరసింహారావు, ఆర్ఆర్ రఫీ, తోట రవి, పత్తు మస్తాన్, ముబీన మౌలాలి లు సిద్ధవటంకు తిరిగి టిడిపి కండువా కప్పారు. శనివారం ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ముందు ముందు రాజకీయాలు ఏ విధంగా మారుతాయో వేచి చూడాలి.

# తెలుగుదేశం పార్టీలోకి వేగంగా పెరుగుతున్న ప్రజల మద్దతు





- **దుత్తలూరులో వైసీపీకి భారీ షాక్..!**
- **బండ కింద పల్లెలో 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక..!**
- **మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో సర్పంచ్ తో పాటు గ్రామస్తులు టిడిపి తీర్థం..!**

**ఉదయగిరి/దుత్తలూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

దుత్తలూరు మండలం లోని బండకిందపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అంకినపల్లి రమేష్ రెడ్డి తో పాటు గ్రామంలోని 100 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటివరకు వైసీపీ పార్టీ సర్పంచ్ గా ఉన్న రమేష్ తెలుగుదేశం లో చేరారు. బండకిందపల్లి వైసీపీకి కంచుకోట ను శనివారం నాడు 100 కుటుంబాలు టిడిపిలో చేరడంతో కంచుకోట బద్దలైంది. వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, రమేష్ రెడ్డి తో పాటు గ్రామస్తులు అందరికీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు. వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ దుత్తలూరు మండలానికి ముఖ ద్వారమైన బండకిందపల్లి గ్రామస్తులందరూ తెలుగుదేశం పార్టీలో చేరడం శుభ పరిణామం అన్నారు. ముఖ్యంగా ఈ ఊరికి రోడ్డు మార్గం లేదన్నారు. తెలుగుదేశం అధికారంలోనికి రాగానే మొట్టమొదటి సారిగా ఈ రోడ్డును వేయిస్తామని తెలిపారు. కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. భూ సమస్యల పరిష్కరిస్తానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కాకర్ల సురేష్ అనే నన్ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**వైసిపిని వీడి టిడిపిలో చేరిన వారు..**

గ్రామ సర్పంచ్ అంకినపల్లి రమేష్ రెడ్డి భోగిరెడ్డి పుల్లారెడ్డి అంకినపల్లి సీతారాంరెడ్డి భోగి రెడ్డి పిచ్చిరెడ్డి అంకినపల్లి చినమాలకొండా రెడ్డి లెక్కల బ్రహ్మారెడ్డి అంకినపల్లి చంద్రశేఖర్ రెడ్డి లెక్కల నవీన్ అంకినపల్లి రాజశేఖర్ రెడ్డి చెరువుపల్లి శేషయ్య వీరం రెడ్డి శ్రీనివాసులరెడ్డి వీరం రెడ్డి రమణారెడ్డి వీరం రెడ్డి మహేంద్ర వీరం రెడ్డి ప్రసాద్ భోగిరెడ్డి వెంకటేశ్వర్లు భోగిరెడ్డి కృష్ణారెడ్డి భోగి రెడ్డి బాల్ రెడ్డి బోగిరెడ్డి వెంకటరెడ్డి భోగి రెడ్డి ప్రసాద్ రెడ్డి బోమ్మ రామకృష్ణారెడ్డి బొమ్ము వీరారెడ్డి లెక్కల వెంకటేశ్వర రెడ్డి చెరువుపల్లి గురమ్మ మానం రమణమ్మ మానం శిరీష అంకినపల్లి రాజేశ్వరి అంకినపల్లి కృష్ణారెడ్డి బోగిరెడ్డి హరికృష్ణ రెడ్డి చెరువుపల్లి గురమ్మ అంకినపల్లి బాలమ్మ గోపిరెడ్డి రజిని లెక్కల సుధా లెక్కల సురేంద్ర అంకినపల్లి జయరాం వీరం రెడ్డి నారాయణమ్మ అంకినపల్లి శారద లెక్కల వీరారెడ్డి అంకిన పల్లి రమణారెడ్డి లెక్కల జనార్దన్ రెడ్డి లెక్కల శాంతమ్మ లెక్కల చిన్న రత్తయ్య భోగిరెడ్డి బాల గురువారెడ్డి అంకిలపల్లి వెంకటేశ్వర్లు లెక్కలు చిన్న బ్రహ్మారెడ్డి డి శ్రీనివాసులు ఎస్ చిన్నపరెడ్డి అంకెనపల్లి చిన్న వెంగాయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరత్నం మాదాల రామచంద్రయ్య అంకినపల్లి విజయమ్మ అంకినపల్లి ఓబుల్ రెడ్డి మల్లంపాటి గురవయ్య నాయుడు శ్రీకుర్తి రవీంద్రబాబు చేదర్ల మల్లికార్జున్ పాములపాటి సుబ్బరాయుడు బిజెపి నాయకులు చుండి హరి గోపాల్ రెడ్డి పులివర్తి వెంకటేశ్వర్లు దుంపలగడ్డ రవికుమార్ మాదాల తిమ్మయ్య పూర్ణచంద్రరావు ఉండేల గురువారెడ్డి అన్నపురెడ్డి వెంగళరెడ్డి లింగాలదిన్నె నాగిరెడ్డి చంద్రా అబ్బాయ నాయుడు కందుకూరు వెంకటేశ్వర్లు అంకినపల్లి జయకుమార్ లెక్కల నవీన్ తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు





- **మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు అతిరథ మహారధులు హాజరు**

**ఉదయగిరి, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 74వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ లు నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మేకపాటి శాంత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా పుట్టిన రోజు వేడుకలు చేస్తారని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇంత ఘనమైన పుట్టినరోజు వేడుకలు జరపడం ఆయన మీద ఉన్న ప్రేమ అభిమానం అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రి గా పనిచేసిన ఘనత చంద్రబాబు ది అన్నారు. ఐటీ రంగం అభివృద్ధి చెందిందంటే అది చంద్రబాబు నాయుడు గొప్పతనం అన్నారు. మే 13న జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎండిపోయిందని అది చిగురించాలి అంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. విజన్ ఉన్న నాయకుడు బాబు అని రాష్ట్రానికి దశాదిశాచూపిన నేతగా దేశవ్యాప్తంగా కీర్తింపబడుతున్నారన్నారు. ప్రజా సేవకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ అని వారిని గెలిపించుకొని ఉదయగిరిని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించి తెలుగుదేశం విజయానికి కృషి చేయాలని తెలిపారు.ముందుగా 74వ పుట్టినరోజు కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.



అనంతరం శాలువా పూలమాలతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కాకర్ల సురేష్ ను కంభం విజయరామిరెడ్డిని వంటేరు వేణుగోపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి వింజమూరు ఎంపీపీ మోహన్ రెడ్డి ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న కలిగిరి మండల కన్వీనర్ బి వెంకటకృష్ణారెడ్డి ఎల్ సి రమణారెడ్డి చీకుర్తి రవీంద్రబాబు ఓబులాపురం ప్రసన్నకుమార్ కొండాపురం మండల అధ్యక్షులు మామిళ్ళపల్లి ఓంకారం బిజెపి ఉదయగిరి ఇంచార్జ్ కదిరి రంగారావు జనసేన ఇంచార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ అంకినపల్లి ఓబుల్ రెడ్డి వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రెడ్డి కాకి ప్రసాద్ శ్రీనివాసులు రాఘవ ఎస్ కే రియాజ్ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ పర్వం!









- **అమలాపురం పార్లమెంటులో అసెంబ్లీస్థానాలకు8 నామినేషన్లు దాఖలు**
- **రాజోలులో మూడు, రామచంద్రపురం, పి.గన్నవరం రెండేసి, ముమ్మిడివరంలో ఒకటి దాఖలు.**
- **అమలాపురం, మండపేట, కొత్తపేట, నియోజకవర్గల్లో నిల్**

**రామచంద్రపురం, ఏప్రిల్ 20(శ్రీచక్ర) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం శనివారం కొనసాగింది. మూడవ రోజు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పలువురు తమ నామినేషన్లను ఆయా రిటర్నింగ్ అధికారులకు ఆయాచోట్ల అందజేశారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిదిలో చెందిన ఐదుగురు అభ్యర్థుల నుండి మొత్తం -8 నామినేషన్లు దాఖలయ్యాయి. శనివారం అమలాపురం పార్లమెంటరీ సభ్యుని స్థానానికి నామినేషన్లు దాఖలు కాలేదని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు

**రామచంద్రపురంలో రెండు నామినేషన్లు..**

రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం ఆర్డీవో కార్యాల యంలో 2 నామినేషన్ దాఖలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆపార్టీ అసెంబ్లీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.అలాగే స్వతంత్ర అభ్యర్థిగా కాటే సుబ్రహ్మణ్యం ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎస్ సుధాసాగర్ కి అందజేశారు. అలాగే ముమ్మిడివరం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి జై భారత్ నేషనల్ పార్టీ తరపున వనచర్ల బాబ్జి ఒక సెట్టు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎస్ డి సి వి మదన్ మోహన్ రావు కు అందజేశారు. అదేవిధంగా రాజోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి కూటమి జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్ మూడు సెట్ల నామినేషన్ పత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్ నుపూర్ అజయ్ కి అందజేశారు. అదేవిధంగా పి. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గా నికి సంబంధించి స్వతంత్ర అభ్యర్థి గా మాకే దేవి ప్రసాద్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జడ్పీ సీఈవో ఏ శ్రీరామ చంద్రమూర్తి కి దాఖలు చేశారు. అలాగే మిగిలిన కొత్తపేట,మండపేట,అమలాపురం అసెంబ్లీ స్థానాలకు ఆయాచోట్ల శనివారం నామినేషన్లు ఘట్టం సమయంలో ఎవిదమైన నామినేషన్లు దాఖలు కాలేదని ఆయాచోట్ల రిటర్నింగ్ అదికారులు తెలియజేసారు.

## కోలాహలంగా చంద్రబాబు నాయుడు 74వ పుట్టినరోజు వేడుకలు



**ఉదయగిరి/సీతారాంపురం, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఉదయగిరి నియోజకవర్గం సీతారామపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఉదయం వందలమంది నేతలు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో కోలాహలంగా నిర్వహించారు.సీతారామపురం మండల కోర్డినేటర్ చింతల శ్రీనివాసులు కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. చంద్రబాబు నాయుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు జీవించాలని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని, దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచేలా రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగించాలని నేతలు ఆకాంక్షిస్తూ చంద్రబాబు కి 74వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు రెడ్డి, కలివేల జ్యోతి,సర్పంచ్ భాగ్యమ్మ, చంద్రారెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు బాలస్వామి, జాషువ, ఇజ్రాయెల్,తురకా వెంకటేశ్వర్లు, విజయ్, మాలకొండయ్య, జనసేన నాయకులు బోగినేని కశిరావు, యువ నాయకులు ప్రవీణ్, నాగేష్,రఘు,కిరణ్, సుమన్, మనోజ్,రాజేష్, కన్నా వివిధ కమిటీల సభ్యులు ముఖ్య నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశానికి జిందాబాద్ కొట్టిన బోడ సిద్దయ్యపల్లె..!

- **15కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం లోకి చేరిక..!**





**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**


సీతారాంపురం మండలం లోని గుండుపల్లె పంచాయతీకి చెందిన బోడ సిద్దయ్య పల్లె గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.మండల అధ్యక్షులు కప్ప ప్రభాకర్ రాజు క్లస్టర్ ఇంచార్జ్ వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు తెలుగు యువత అధ్యక్షులు చింతల శ్రీను ఆధ్వర్యంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో వింజమూరు లోని తెలుగుదేశం ప్రాంతీయ పార్టీ కార్యాలయం నందు శనివారం నాడు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.బోడ సిద్దయ్య పల్లె గ్రామానికి చెందిన పిఎసిసి నెంబర్ బంధుగుల వెంకటేశ్వర్లు, జోడు పుల్లయ్య బంధుగుల సుబ్బయ్య భూతపాటి శ్రీనివాసులు బంధుగుల పోలయ్య జోడి రఘురాములు భూతపాటి రామాంజనేయులు జోడి శ్రీనివాసులు జోడి కృష్ణయ్య లకు కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీ లోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతర శ్రామికుడు ప్రజా సేవకుడు పేదల పాలిటి పెన్నిధి కాకర్ల సురేష్ కు మద్దతుగా నిలవాలని వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఆయన చేస్తున్న సేవలకు ఆకర్షితులై మండల నాయకత్వంలో పనిచేయాలన్న సంకల్పంతో టిడిపిలో చేరామన్నారు. మా శక్తి మేరకు తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.కాకర్ల సురేష్ మాట్లాడుతూ విభేదాలను పక్కనపెట్టి తార తమ్య బేధాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీకి మీ బూతులో మెజార్టీ తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బంధుగుల రమణయ్య కుర్ర రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజలాల వివాదంపై జగదీశ్వర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం భగ్గుమంది. నాగార్జున సాగర్ టెయిల్ పాండ్‌లో నీటి నిల్వలు ఖాళీగా ఉండటం తీవ్ర కలకలం రేపింది. కృష్ణా జలాలు రగడ ఫీక్స్ చేరింది. ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి కృష్ణా జలాల వివాదం చెలరేగింది. నాగార్జునసాగర్ టెయిల్ పాండ్‌లో నీటి నిల్వలు పూర్తిగా ఖాళీ అయ్యాయి. నీటి నిల్వలను ఏపీ పూర్తిగా వినియోగించుకోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు తాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. రెండ్రోజుల క్రితం అడవిదేవులపల్లి దగ్గర టెయిల్ పాండ్‌ను సందర్శించారు నీటి పారుదల శాఖ కమిషనర్ సుల్తానియా.

# చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి !

- కూటమి ఉమ్మడి అభ్యర్థి సుభాష్ చూచిన
- రెండు, ఇరవై నాలుగు వార్డుల్లో టిడిపిలోకి భారీగా యువత చేరికలు



**రామచంద్రపురం, ఏప్రిల్ 20(శ్రీచక్ర) :**

సమాజంలో యువతకు మంచి భవిష్యత్తు ఉందని అలాంటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని  రామచంద్రపురం అసెంబ్లీ కూటమి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ యువతకు చూచించారు. శనివారం రామచంద్రపురం పట్టణంలో రెండు, ఇరవైనాలుగు వార్డుల్లో సుభాష్ సమక్షంలో పలువురు యువత టీడీపీలో చేరారు. కొప్పుల సందీప్ పెద్దిరెడ్డి వీరబాబు పెద్ది విజ్జు, బొమ్మ సతీష్ ఆధ్వర్యంలో రెండో వార్డు 24 వ వార్డ  ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఈసందర్భంగా  ఇక్కడికి తరలివచ్చిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుభాష్  మాట్లాడుతూ తాను గెలిస్తే యువతకు మంచి భవిష్యత్తు ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన హితవుపలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన, బిజెపి, పార్టీల నాయకులు  నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న యువ కిశోరం

- తల్లికి అండగా తనయుడు
- అడుగడుగునా నీరాజనాలు అందుకుంటున్న తర్షిత్



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 20(శ్రీచక్ర) :**

వరుపుల రాజా ఆశయ సాధనలో భాగంగా నియోజక వర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని గా పోటీ చేయుచున్న తన తల్లి వరుపుల సత్య గెలుపు కోసం  తనయుడు  వరుపుల వారసుడు.  నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ  యువ నాయకులు యువకిషోరము సాయి తర్షిత్ ఏలేశ్వరం మండలం మర్రివీడు లో ఎన్నికల ప్రచారం  నిర్వహించారు..  టిడిపి శ్రేణులు సాయి తర్షిత్ కు అడుగడుగున స్వాగతం పలుకుతూ, పూలు చల్లుతూ, హారతులు ఇస్తూ. బ్రహ్మరథం పట్టారు.. అమ్మని గెలిపించే బాధ్యత మాది అంటూ  తర్షిత్ కి హామీ  ఇచ్చారు. యువకులు తర్షిత్‌తో ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు... యువకులు అంతా రాజన్న వారసుడు వచ్చాడు  అంటూ  నినాదాలు తో ప్రచారం హోరెత్తించారు... ప్రచారంలో భాగంగా తర్షిత్ కర పత్రాలు పంచుతూ మ్యానిఫెస్టోలో అంశాలు ప్రచారం చేస్తూ అమ్మని గెలిపించాలని, సైకిల్ కి ఓటు వేయాలి అని ఓటర్లను కోరారు... స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఓలుపల్లి శ్రీకాంత్, సకిరెడ్డి విజయబాబు(డాక్టర్ ), సకిరెడ్డి ప్రభ, బుజ్జి రాజు,మందపాటి అలార్కా రాజు, జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, కొప్పిశెట్టి సూరిబాబు, నీలి సత్యనారాయణ,పసల సూరిబాబు, చిక్కాల లక్ష్మణరావు, బాజాంకు పెద్ద, బూర్ల బాసు, పాస్టర్ జాకోబు, నూకథాటి ఈశ్వరుడు, నీలి చిన్న,జనసేన నాయకులు సిరిపురపు శ్రీను, సిరిపురపు ధర్మరాజు, చక్రాంతపు బీష్మ, పెద్ద సంఖ్యలో టీడీపి, జనసేన, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



# వైసీపీని వీడి సొంతగూటికి చేరుకున్న నామవానిపాలెం సర్పంచ్ భూపతిరాజు!



- కూటమి ఉమ్మడి అభ్యర్థి సుభాష్ సమక్షంలో టిడిపిలో చేరిక.
- టిడిపిలో వైఎస్సార్ సీపీ మండల కన్వినర్  నాగేంద్ర ప్రసాద్.
- రామచంద్రపురం నియోజకవర్గంలో బారీగా టీడీపీలోకి వలసలులు.

**కాజులూరు, ఏప్రిల్ 20(శ్రీచక్ర) :**

కాజులూరు మండలం నామవానిపాలెం గ్రామ సర్పంచ్ భూపతిరాజు వెంకట సూర్య నారాయణ రాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి కూటమి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో ఆయన టీడీపీలోకి రావడంతో సొంత గూటికి చేరు కున్నారు. ఈమేరకు శనివారం  నామవానిపాలెంలో ఆయన స్వగృహంలో ఆయనతోపాటు ఆన అనుచరులు భూపతిరాజు సూర్య అర్జున్ రాజు (మాజీ  సర్పంచ్ ), శంకర్ రాజు, గోపాల కృష్ణ రాజు, రామకృష్ణ రాజు, జంపన సుబ్బరాజు, సురేష్ రాజు, వరప్రసాద్ రాజు, మేడిశెట్టి లోవరాజు, తాతపూడి విజయకుమార్, యాళ్ల సత్తిబాబు, కూటమి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్  సమక్షంలో వైసీపీ కి రాజీనామా చేసి టీడీపీలోకి చేరారు. ఇది ఇలాఉండగా సర్పంచ్ సూర్యనారాయణ రాజు  గామానికి రెండు సార్లు సర్పంచ్‌గా  ఉండి గ్రామ ప్రజల  మన్ననలు పోందడమే కాకుండా ఆయనకు గ్రామంలోనే కాకుండా నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉంది  .నాడు ఎన్టీఆర్ పార్టీ పెట్టిన  1983 నుంచి టీడీపీలో  పనిచేసి మంచి నాయకునిగా ప్రజల్లో గుర్తింపు పోందారు.అలాంటి భూపతిరాజు ఈరోజు టిడిపి చేరడంతో ఇక్కడ పార్టీకి పూర్వవైభవం రానుందని  కార్యక్రమానికి హాజరైన కాజులూరు మండల మాజీ ఎంపిపి యాళ్ళ కృష్ణారావు,దుగ్గుదుర్రు సొసైటీ మాజీ అద్యక్షులు కొప్పిశెట్టి స్వామి నాయుడు (తాతాలు )తమ అబిప్రాయాన్ని తెలియ జేసారు.



**వైసిపిని వీడి టీడీపీలో చేరిన మండల కన్వీనర్ చింతపల్లి..**

కాజులూరు మండల సచివాలయాల కన్వీనర్ చింతపల్లి నాగేంద్ర ప్రసాద్ శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి కూటమి ఉమ్మడి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ సమక్షంలో రామచంద్రపురం టీడీపీ కార్యాలయంలో టిడిపి లో చేరారు. కుయ్యేరు గ్రామానికి చెందిన నాగేంద్ర ప్రసాదు ని అదేగ్రామానికి చెందిన జనసేన నాయకులు ,  కాజులూరు మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కోలా వీరభద్ర స్వామీనాయుడు, టీడీపీ నేత  గుబ్బల ఏసురాజు ల  అధ్యర్యంలో  చింతపల్లి నాగేంద్ర ప్రసాద్ రామచంద్రపురం ఉమ్మడి కూటమి అభ్యర్థి శుభాష్  తెలుగు దేశం పార్టీలోకి  ఆహ్వానించి పార్టీ  కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. దీంతో వీరిని పలువురు అబినందించారు.



# కె.గంగవరం మండలో వైసిపి అభ్యర్థి సూర్యప్రకాష్ ఎన్నికల ప్రచారం!









- అముజూరు, పాణింగపల్లి గ్రామాల్లో బారీగా తరలివచ్చిన ఆపార్టీ శ్రేణులు
- హారతులిచ్చి ఘన స్వాగతం పలికిన మహిళలు

**కె.గంగవరం, ఏప్రిల్ 20(శ్రీచక్ర) :**

కే గంగవరం మండలం పాణింగపల్లి, అముజూరు గ్రామల్లో ఎన్నికల ప్రచార ర్యాలీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ పర్యటించారు. అనంతరం స్థానిక గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు బారీగా పాల్గొన్న కార్యక్రమంలో మహిళలు హారతులిచ్చి " సూర్య ప్రకాష్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం  సూర్య ప్రకాష్ గడపగడపకు ఆప్యాయంగా అభివాదం చేస్తూ స్థానిక ప్రజల ను పలకరిస్తూ రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ముద్రను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ"ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు..  ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు , గ్రామ పెద్దలు, నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు బారిఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకల్లో కూటమి నాయకులు

**ప్రతిపాడు, ఏప్రిల్ 20(శ్రీచక్ర) :**

ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజక వర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని  వరుపుల%-%సత్య ప్రభ రాజా నియోజక వర్గ జనసేన అద్యక్షులు వరుపుల తమ్మయ్య బాబు  అధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ఎన్డీఏ కూటమి శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు... సత్య ప్రభ రాజా ముందుగా కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు గారు పుట్టిన రోజు శుభ్జాంక్షలు తెలిపారు.... వారు నిండునురెళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నాను అన్నారు.



# తాడేపల్లిగూడెంలో వైసీపీకి భారీ షాక్





**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

తాడేపల్లిగూడెంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ తగిలింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడు, ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షుడు మారం వెంకటేశ్వరరావు శనివారం సుమారు 500 మంది అనుచరులతో జనసేన పార్టీలో చేరారు. జనసేన నియోజకవర్గం ఇంచార్జ్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో మారం కుమారుడు గిరీష్, కొడాలి సత్యనారాయణ లతోపాటు మరో 500 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ చేరికల సందర్భంగా పట్టణంలోని ఎస్వీఎస్ సర్కిల్ నుంచి ఎం వి ఆర్ లాడ్జి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బొలిశెట్టికి గజమాలతో స్వాగతం పలికి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన, తాడేపల్లిగూడెంలో మంత్రి కొట్టు అవినీతి వ్యవహారంతో తాడేపల్లిగూడెం వాసులందరూ బెంబేలెత్తిపోతున్నారని ఈ రాక్షస పాలనకు అంతం పలకాలని ఎదురుచూస్తున్నారు అన్నారు. తమ సొంత కాళ్లపై నిలబడే వ్యాపారం చేసుకునే వారు కూడా స్వేచ్ఛగా తాడేపల్లిగూడెంలో ఉండలేకపోతున్నారన్నారు. దానికి నిదర్శనమే ఈ చేరికలనీ స్పష్టం చేశారు.

# కుక్కునూరులో పోలవరం వైసీపీ అభ్యర్థిని తెల్లం రాజ్యలక్ష్మి ఎన్నికల ప్రచారం






**కుక్కునూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

కుకునూరు మండలలో వింజరం, మాధవరం. దామరచర్ల పంచాయితీ ల్లో ఉన్న గ్రామాల్లో విస్తృత ప్రచారం సాగించారు. ప్రతి గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. హారతి పట్టి పూలతో సన్మానం చేసి ఆశీర్వదించారు బైక్ ర్యాలీ నిర్వహించారు రేలా డ్యాన్సలతో ఉత్సాహం నింపారు. ప్రతి గ్రామం తిరిగి ఓటర్ మహాసేయులకు అభివాదం చేస్తూ ప్రచారం కొనసాగించారు. అభివృద్ధిని చూడాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి అక్కడ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రతి గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తాను అన్నాను. టీడీపీ హయాంలోనే పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగలేదు ప్రతి నిర్వాసితులకు న్యాయం చేస్తామని తెలిపారు. మీ అందరి సహకారంతో పోలవరం ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కానుకగా ఇద్దామని ప్రజలకు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం అన్నాను. ప్రతి పేదవాడికి, న్యాయం జరగాలంటే వైఎస్ఆర్సిపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థిని, ఎంపీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, కుక్కునూరు మండల కన్వీనర్ నరసింహారాజు, ఎంపీపీ గీత వాణి, వైస్ ఎంపీపీ రాజేష్, కుకునూరు సర్పంచ్ రావు మేన వినోద్, వైఎస్ఆర్సిపి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార నిర్వహించారు.

# అవకాశవాదులను తరిమికొట్టండి : మంత్రి కొట్టు

**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**



నిలువెల్లా స్వార్థంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకోవడమే ధ్యేయంగా రంగులు మారుస్తున్న అవకాశవాదులను తరిమి తరిమి కొట్టాలని డిప్యూటీ సీఎం, వైఎస్ఆర్సిపి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక వీకర్స్ కాలనీ అబ్బులు కొట్టు సెంటర్లో శనివారం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 1,2,3,4 వార్డులకు ఇది కూడలి ప్రాంతం. మంత్రి కొట్టు తనయుడు బాల రాజేష్ 3 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా అబ్బులు కొట్టు సెంటర్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొట్టు ప్రచార రథం పైనుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కొంతమంది స్వార్థపరులు ఏదో ఆశించి నెరవేరకపోవడంతో రంగులు మారుస్తున్నారని విమర్శించారు. ఇంతవరకు తనను ఉపయోగించుకుని అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనేక పనులు చేయించుకుని నేడు వారి స్వార్థ బుద్ధిని బయట పెట్టుకుంటున్నారన్నారు. అలాంటివారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. 2004లో తాను ఎమ్మెల్యే కావడానికి ముందు వీకర్స్ కాలనీ ఎలా ఉండేదో ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. కనీసం నడవడానికి రోడ్డు కానీ, తాగడానికి మంచినీళ్లు గాని ఉండేవి కాదన్నారు. అలాంటి పరిస్థితుల్లో తాను 22 కోట్లు డి ఎఫ్ ఐ డి నిధులు తీసుకువచ్చి సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించి, పైపులైన్లు వేసి మంచినీళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకే పార్టీలో నాలుగైదు సార్లు ఇలా నాలుగు ఐదు పార్టీలు మార్చి బ్లాక్ మెయిల్ చేసి పబ్బం గడుపుకునే ఈ వార్డుకు చెందిన ఒక వ్యక్తి ఇటీవల మళ్లీ రంగు మార్చి తన కుటిల బుద్ధిని ప్రదర్శించాడని ధ్వజమెత్తారు. అవతల బేరం కుదుర్చుకుని దూకేసాడని ఆరోపించారు. ఐదేళ్లు చైర్మన్ గా ఉన్న తన ప్రత్యర్థి మూడో వార్డుకి ఏం చేశాడో చెప్పాలని మంత్రి కొట్టు డిమాండ్ చేశారు. రౌడీయిజానికి గుండాయిజానికి ఓట్లు వేయాలా అంటూ నిలదీశారు. అతనికి అసలు వ్యక్తిత్వం ఉందా అంటూ ప్రశ్నించారు. ప్రత్యర్థులే మన గెలుపును అంగీకరిస్తున్నారంటూ ఈ సందర్భంగా మంత్రి కొట్టు తెలియజేశారు. ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు ద్వారా పేద ప్రజలకు రెండు లక్షల 70 వేల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ చేశారన్నారు. పథకాలే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. జంప్ జిలానీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో టౌన్ మహిళా ప్రెసిడెంట్ బోనం విజయనిర్మల, సీనియర్ నాయకులు కొలుకులూరి ధర్మరాజు, కొట్టు బాల రాజేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గుండుబోగుల నాగు, కొట్టు విశాల్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ చిటకన ప్రసాద్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్దన్ రావు, దృశ్యకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బోలెం రామలక్ష్మి, మాజీ కౌన్సిలర్ పచ్చమట్ల సావిత్రి, వార్డ్ ఇన్చార్జిలు బోలెం రమణ, పెందుర్తి జీవన్, మురళి జి ఎన్ జి, సారిపల్లి రమణ, కొప్పర్తి బుజ్జి, చామన సూర్యచంద్రరావు, మిద్దె ఆదినారాయణ, నీరుకొండ పండు, వట్టి బుజ్జి, వెలనాటి సత్తిబాబు, రాజా త్రినాథ్, నీలం నాగభూషణం, బొద్దాని శ్రీనివాస్, కోడె అప్పారావు, అశోక్, ఆరిమిల్లి రవి, పాలకోడేటి సురేష్, రామగాని శ్రీనివాస్, ఎస్ ఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైభవంగా ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు..

### వటపత్ర సాయి అలంకారంలో రాములోరి ఊరేగింపు

**తిరుమల :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఒంటిమిట్ట కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజు శుక్రవారం ఉదయం వటపత్ర సాయి అలంకారంలో సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడి ఊరేగింపు కనులపండువగా సాగింది. సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, పుష్పమాలలు, ఆభరణాలతో సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు. మంగళ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్ల ఊరేగింపు కోలాహలంగా సాగింది. భక్త జన బృందాలు, కళాకారుల చెక్క భజనలు, కోలాట నృత్య ప్రదర్శనలు, కేరళ వాయిద్యాలు నడుమ ఉత్సవం నేత్రపర్వంగా సాగింది. బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.దక్షణ భారతదేశంలో రెండవ అయోధ్యగా ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయానికి పేరుంది. ఇక దేశంలోనే ఎక్కడా లేని రీతిలో ఇక్కడి రామాలయంలో హనుమంతుడు కనిపించడు. ఆంజనేయ స్వామి లేని రామాలయం కూడా ఇదొక్కటే కావడం విశేషం.

## గుండుగోలను కుండీపేట రామాలయం వద్ద అన్నదానం





**దెందులూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

శ్రీరామనవమి సందర్భంగా గుండుగోలను కుండిపేట రామాలయం వద్ద కళ్యాణ ఉత్సవాలు ముగిశాయి. గండి కోట ఏసురత్నం, నరసింహ, శివయ్యల ఆధ్వర్యంలో కుండిపేట రామాలయం వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. అనంతరం సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆవయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా సగర్ల సంఘం ఆధ్వర్యంలో రామాలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సగర్ల సంఘం నాయకులు కాలవ నాగరాజు, తాడిశెట్టి శివ సత్యనారాయణ. కాలు ఏసు. తాడిశెట్టి రంగారావు, కాలవ ప్రసాద్, గజ్జల రంగబాబు, తాడిశెట్టి వెంకటేశ్వరరావు మరియు గుండుగోలు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విస్తృతం ఎమ్మెల్యే కొఠారు ఎన్నికల ప్రచారం

- రెండవ రోజు పెదపాడు మండలంలో మన ఊరు మన కొఠారు కార్యక్రమం



**పెదపాడు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**



2వ రోజు మధ్యాహ్నం వరకు పెదపాడు మండలంలోని కొత్తూరు, తాళ్ళగూడెం, కొత్తముప్పర్రు గ్రామాల్లో ఘనంగా జరిగిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా కొఠారుకు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ జల్లెడ పట్టి సంక్షేమం పథకాలు అందజేశారమని, ఊరి రూపురేఖలు మార్చి అభివృద్ధి చేశామని కొఠారు స్పష్టం చేశారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ లు, సీసీ రోడ్లు, సీసీ డ్రైయిన్లు ప్రతి విషయంలో ప్రగతి సాధించామని అన్నారు. అవ్వా తాతలు, రైతన్నలు, అక్క చెల్లెమ్మలు, విద్యార్థులు, చిరు వ్యాపారులు – ప్రతి ఒక్కరికీ అండగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో బారీ మెజారిటీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్, నియోజకవర్గ పరిశీలకులు నెరుసు నాగసత్యం, జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్, ఏయంసి చైర్మన్ అప్పన కనకదుర్గ ప్రసాద్, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, పెదపాడు మండలం పార్టీ అధ్యక్షులు అక్కినేని రాజశేఖర్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**కుక్కునూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**



కుక్కునూరు మండల కేంద్రంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మొలిశెట్టి నాగు ఇంటిదగ్గర మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు మొలిసెట్టి నాగు మాట్లాడుతూ ఈ 2024వ సంవత్సరంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కుక్కునూరు మండలంలో ఉన్న నాయకులు కార్యకర్తలు బాగా కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించి నారా చంద్రబాబు నాయుడు కి కానుకగా ఇవ్వాలని మొలిశెట్టి నాగు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మునిశెట్టి యుగంధర్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ. కొండపల్లి టిడిపి నాయకులు నకరికంటి భాస్కరరావు, ఇంకా జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఈ జన్మదిన వేడుకలను విజయవంతం చేయడం జరిగింది.

# గూడూరులో అంగరంగ వైభవంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు







**గూడూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా గూడూరు పట్టణం గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు చంద్రబాబు నాయుడు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా హెలిపాడ్ నుండి గూడూరు లోని సభా ప్రాంగణంలోకి చేరుకొని, రక్తదానం శిబిరం లో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు రక్తదానం కార్యక్రమం ను సందర్శించి, అనంతరం సభా వేదిక పైకి విచ్చేసారు. అంతకుముందు మహిళా నాయకులు చక్రాల ఉష, గుండాల లీలావతి మాట్లాడు తూ, వైసీపీ అరాచకపాలన కు అంతం పలికి, టీడీపీ జనసేన బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని మహిళలకు తెలిపారు.సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. మరికొందరు మహిళా నాయకురాళ్లు మాట్లాడారు. గూడూరు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం గూడూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాసిం సునీల్ కుమార్ మాట్లాడు తూ, పెద్దాయన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు గూడూరు పట్టణం లో అదికూడా మహిళల మధ్యలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పెద్దాయన నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని మీ అందరి ఆశీస్సులు ఇవ్వాలని మహిళలను ఉద్దేశించి తెలియజేసారు. మహిళ లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ బీజేపీ జనసేన ఐకమత్యం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.గూడూరు ఎమ్మెల్యే, ప్రస్తుతం తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడు తూ, ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి తన కుటుంబ సభ్యులు తరపున, బీజేపీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వైసీపీ లో దళితులకు విలువ లేదని, నేను పార్టీ కోసం చేసిన సేవలను దృష్టిలో పెట్టుకోకుండా ఒక ఆకులా విసిరేయడం జగన్ మోహన్ రెడ్డి, నిబద్ధత అన్నారు. వైసీపీ పార్టీ లో అన్నీ జగన్ రెడ్డే అని దళితుల కు అసలు విలువ లేదని, రాబోయే కొన్ని రోజుల్లో జగన్ రెడ్డి ఒక్కడే మిగిలిపోతాడు అని తెలిపారు.వైసీపీ పార్టీ డ్రామా కంపెనీ లాగా తయారైందని, జగన్ రెడ్డి పాలన లో ఉన్నంత అవినీతి దేశంలో ఎక్కడ కూడా లేదని తెలియజేసారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి ప్రధాత, దశ దిశ కలిగిన మహోన్నత వ్యక్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఈ నియంత్రుత్వ పాలన పోవాలంటే,చంద్రబాబు నాయుడు ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చేసుకుంటేనే అభివృద్ధి చెందుతుందని తెలిపారు.సిలికా, ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ, కోట్లు సంపాదించుకుంటున్నావ్. ఇది ఎవరి సొత్తు జగన్ రెడ్డి. అయ్యా జగన్ రెడ్డి నువ్వు జైల్లో ఉంటే, నీ సొంత చెల్లి దాదాపు 3వేలు కిలోమీటర్లు పాదయాత్ర చేసి నిన్ను సీఎం అయ్యేలా చేస్తే కనీసం ఆమెను పట్టించుకున్న పాపాన పోలేదు. నువ్వు తల్లి ని కూడా పక్కన పెట్టిన గొప్ప వ్యక్తి వి జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం బాగుండాలి అంటే చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా,అలాగే తిరుపతి ఎంపీ అభ్యర్థి గా నన్ను, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి గా సునీల్ కుమార్ ని అత్యధిక ఓట్లు మెజారిటీ ఇచ్చి గెలిపించాలని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడు తూ, ఈరోజు ఈ సభ చూస్తుంటే చాలా ఆనందం గా ఉందన్నారు. నేను నా 45సంవత్సరాల రాజకీయ జీవితం లో పుట్టినరోజు ఎప్పుడు జరుపుకోలేదని, ఈరోజు ఇంతమంది మహిళల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా పూర్వ జన్మసుకృతం అన్నారు. మహిళల కోసం నేను పొదుపు పథకాన్ని ప్రవేశపెట్టి, మిమ్మల్ని ఆర్థికంగా బలోపేతం చేసింది ఎవరో తెలుసు కదా, అలాగే దీపం పథకం ప్రవేశపెట్టిన ఘనత కూడా ఎవరిదో మీకు బాగా తెలుసు అని, రాబోయే రోజుల్లో టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతీ కుటుంబం లో 18సంవత్సరాలనుండి 59సంవత్సరాలలోపు మహిళలకు నెలకు 1500రూపాయలు ఇచ్చి మీరు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తాను అని, అలాగే ఆడబిడ్డ నిధి కింద చదువుకునే పిల్లలకు 15000రూపాయలు ఇస్తానని, వృద్ధులు, మహిళ లకు పింఛన్ 4000రూపాయలు ఇస్తానని, అలాగే వికలాంగులకు 6000ఇస్తానని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, వారికి భరోసా నగదు ఇస్తానని, ఇల్లు లేని ప్రతీ ఒక్కరికి ఇల్లు ఇస్తానని, జగన్ రెడ్డి ఇచ్చింది ఇళ్ళు కాదు అని గూళ్ళు అని, మా ప్రభుత్వం రాగానే ఇల్లు ఇచ్చి, ఇల్లు కట్టుకునేందుకు రుణాలు కూడా ఇస్తానని,సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలందరికి ఆమోదయోగ్య మైన పరిపాలన అంటే ఏంటో చూపిస్తా అని తెలియజేసారు. అలా జరగాలి అంటే తిరుపతి ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావుని, గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాసెంజర్ సునీల్ కుమార్ ని అత్యధిక ఓట్ల మెజారిటీ తో గెలిపించాలని, అలా గెలిపించినప్పుడే మీరు అనుకున్న పనులు అవుతాయి అని తెలిపారు. కాబట్టి తిరుపతి ఎంపీగా వరప్రసాద్ రావ్ ని, గూడూరు ఎమ్మెల్యే గా సునీల్ కుమార్ ని గెలిపించమని మిమ్మల్ని కోరుకుంటున్నాను అని తెలిపారు. జగన్ రెడ్డి ఇన్నిరోజులు బటన్ నొక్కి ప్రజల సొమ్ము అబాసు పాలు చేస్తే, ఈసారి మీరందరూ గట్టిగా సైకిల్ గుర్తు, కమలం గుర్తు పైన బటన్ నొక్కి దేశం లో బీజేపీ ని, రాష్ట్రం లో బీజేపీ టీడీపీ జనసేన కూటమి అభ్యర్థులనుఅత్యధిక స్థానాలలో గెలిపించాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్,మాజీ ఎమ్మెల్యే లు కురుగొండ్ల రామకృష్ణ, నెలవల సుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణ రెడ్డి, గంగాప్రసాద్ నాయుడు,సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ, శీలం కిరణ్ కుమార్, పనబాక కృష్ణయ్య, పురుషోత్తం రెడ్డి,తీగల చంద్రశేఖర్, టీడీపీ జనసేన బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం తథ్యం బీజేపీ రాష్ట్ర నాయకులు గిద్దలూరి మనోజ్ కుమార్



**గూడూరు రూరల్, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

గూడూరు నియోజకవర్గ కూటమిఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వరప్రసాద్ రావ్ ని గెలిపించాలని భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం, గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో ప్రచారంనిర్వహించడం జరిగింది. భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో ఎన్డీఏ గూడూరు నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావ్ ని గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి విజయం తథ్యం, వైసిపి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ప్రజల్లో కూడా మార్పు వచ్చిందని అందరు కూడా ఎన్ డి ఏ కు మద్దతుగా ఉన్నారని,గూడూరు నియోజకవర్గంలో మరియు తిరుపతి పార్లమెంటులో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్, బీజే వైఎం పట్టణ బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శివశంకర్, నవీన్, కిరణ్,ప్రదీప్ పాల్గొన్నారు.

## కర్లపూడి గ్రామ వాలింటిర్లు రాజీనామా



**కోట, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని కర్లపూడి పంచాయతి లో 5 మంది గ్రామ వాలింటిర్లు రాజీనామా చేశారు.ఈ సందర్భంగా శనివారం కోట ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక ఎంపిడిఓ శంకరయ్య కు కర్లపూడి గ్రామ వాలింటిర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నామని రాజీనామా పత్రాలను అందజేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తాము పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో మేము స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.

## నూతనంగా ప్రతిష్టించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక ప్రజలు



**కోట, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

కోట మండలం శ్యామసుందరపురం కాలనీలో సాయిబాబా గుడి వద్ద నూతనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామిని ప్రతిష్టించి నేటితో మండలం రోజులు పూర్తయిన సందర్భంగా పూజారి దీవి అనంతబాబుచే స్వామి వారికి ప్రత్యేక హోమాలు,పూజలు,అభిషేకాలు,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట నాడి నుండి మండలం రోజులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటితో స్వామివారికి మంగళలాభిషేకాలు పూర్తి అవుతాయని,ఇక నుండి వివిధ రకాల పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి,విగ్రహ ప్రతిష్టకు,తమ వంతు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమంతు రెడ్డి,రమణయ్య,శరవణ, పోలెంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి,సునీల్ బాలు,వంశీ, పవన్,మోహన్, అనిల్,శ్రీను, బాలాజీ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించండి

- వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్



**గూడూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

శాసనసభ్యుడిగా ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ స్పష్టం చేశారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపాలిటిన్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన గూడూరు నియోజక వర్గ ప్రవేటు విద్యాసంస్థల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపాలిటిన్ క్లబ్ లో గూడూరు నియోజకవర్గ ప్రవేటు విద్యా సంస్థల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ హాజరయ్యారు. మేరిగ మురళీధర్ తో పాటు పలువురు నాయకులను వివిధ ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్ తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కావాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. మీ అందరినీ అడుగుతున్నా ఒక్క అవకాశం కల్పించడం అన్నీ సమస్యలు పరిష్కరిస్తానన్నారు. నా దగ్గర వేల కోట్లు లేవు. ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. మీ అందరి ముందు ధైర్యంగా చెబుతున్నా, నేను అవినీతి పరుడిని, అవకాశ వాదిని కాదన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. సీఎం జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యామిని, నాయకులు మల్లు విజయకుమార్ రెడ్డి, నాగులు, మహేంద్ర, సురేష్ రెడ్డి, ప్రవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, బాలక్రిష్ణంరాజు, చంద్ర, దశరధరామి రెడ్డి, రూపవతి, నవకోటి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని గద్దె దింపేందుకు ప్రజలుసిద్ధం :జనసేన నాయకులు తీగల చంద్రశేఖర్



**గూడూరు, ఏప్రిల్ 20 (శ్రీచక్ర) :**

వైసీపీ ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిల్లకూరు లోని మిక్స్ డ్ కాలనిలో శనివారం ఎన్ డి ఏ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే,అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, బాధ్యతాయుత సిఎం పదవిలోఉండి,పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగత దూషణ చేస్తు, కోడ్ ను ఉల్లంఘించిన జగన్ పై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత జీవితం గురించి విమర్శలు చేస్తున్న జగన్ ను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తుపై , ఎంపీ అభ్యర్థి వర ప్రసాద్ కు కమలం గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంద్రవర్ధన్, సాయి, తిరుపాల్, సచ్చల శ్రీను, వెంకటేశ్వర్లు, అక్బర్, క్రాంతికుమార్, వేణు, శ్రీనాథ్, తరుణ్ పాల్గొన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**